THE ANDHRA PATRIKA-MADRAS.

రాష్ట్రంలో వాడవాడన
గాంధీజీ జయంతి ఉత్సవాలు
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

3183544

తుంగభద్రానుండి నీటిసప్లయి
వచ్చే జూన్‌లో ప్రారంభం
—4 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 184 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO. సోమవారం 6-10-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

క్షామపీడితరాయలసీమజిల్లాల్లో ప్రధాని నెహ్రూ పర్యటనప్రారంభం

కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం

ఢిల్లీ కలెక్టర్ రిక్విజిషన్ నోటీసు

న్యూఢిల్లీ, అక్టోబరు 4. కమ్యూనిస్టు పార్టీ కేంద్రకార్యస్థానానికి గాను ఉద్దేశించబడిన భవనాలలో ఒకటి ప్రభుత్వంవారి ఉపయోగానికి కావాలని జోటీసును ఢిల్లీ కలెక్టరు అయింటి యజమానికి జారీచేశాడు తమ కేంద్ర కార్యస్థానాన్ని మద్రాసునుండి ఢిల్లీకి మార్చు కమ్యూనిస్టుపార్టీ యిటీవల నిర్ణయించింది కాని భవనాలు లేక పోవడంవల్ల ఈ నిర్ణయమును అమలుచేయలేక పోయింది ఆళరుకు పార్టీ ఒక భవనాన్ని, కరోల్ బాగ్‌లోని ఒక భవనంలో ఒకభాగాన్ని అద్దెకు తీసుకున్నారు. రెండో భవనంలోని భాగాన్ని రిక్విజిషన్ చేసే నోటీసును కలెక్టరు జారీచేశాడు. ఈ భవనం యజమానితో సెప్టెంబరు 30 వ తేదీన కాంట్రాక్టు చేశారు. నెలకు అద్దె నెలకు 885 రూపాయలు చొప్పున అడ్వాన్సుగా యిచ్చి పార్టీ కార్యాలయాన్ని పార్టీ కార్యాలయానికి గాను కావాలని అధికారులు అంటున్నారు.

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్సమావేశం

కరాచి, అక్టోబరు 4. పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్సమావేశం నవంబరు 28 వ తేదీనాడు ఇక్కడ జరుగుతుందని నేటిరాత్రి వెలువడిన ఒక పత్రికాప్రకటన తెలుపుతున్నది.

సామర్థ్యంతో రాజాజీపాలన: ప్రధాని నెహ్రూ ప్రశంస

మద్రాసు, అక్టోబరు 4. ఆరోగ్యం సరిగ్గా లేకున్నా అపారకార్యాన్ని నెత్తిన వేసుకొన్నా అనేకసమస్యలను జయప్రదంగా పరిష్కారం చేస్తున్న రాజాజీకి పండిత నెహ్రూ నిన్న పత్రికా విలేకరులవద్ద కృతజ్ఞతను వెల్లడించారు వారు అల్లాటెప్పారు "మద్రాసునుగూర్చి ఒక్కసంగతి చెప్పాలని ఉంది ఆరోగ్యం బాగాలేకున్నా రాజగోపాలాచారిగారు ఈ రాష్ట్రపరిపాలనా నిర్వహణ భారాన్ని వహించి, దాలావిదాల చారియత్నాల్లో జయాన్ని సాధించి వందనుకువారికి వాటిని నానాచరుంపకోన కృతజ్ఞతను తెలుపుకుంటున్నాను."

దక్షిణాఫ్రికా ఉద్యమంలో రెండవ ఘట్టం ప్రారంభం

గ్రామప్రాంతాలకు సత్యాగ్రహం వ్యాప్తి

జోహాన్స్‌బర్గ్, అక్టోబరు 4 దక్షిణ ఆఫ్రికా సత్యాగ్రహోద్యమంలో ఇప్పుడు ద్వితీయ ఘట్టం ఆరంభమైంది ఇంతవరకు పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమై వున్న ఈ ఉద్యమం 10రోజులయి గ్రామ ప్రాంతాలకు కూడా వ్యాపించింది

ఈ "డైస్టైడ్ ఏరియాస్" అన్న ఒకే 83 ప్రాంతాలలో జాతి వివక్షణ శాసనాలను ఉల్లంఘించి ఇంతవరకు 167 మంది ఆఫ్రికన్లు అరెస్టు అయారు సత్యాగ్రహోద్యమం ప్రారంభి సైనవి ఆదిగా దేశం మొత్తంమీద ఇప్పటివరకు అరెస్టు చేయబడిన వారి సంఖ్య 5 వేలకు పైగా వుంది ఈ ఉద్యమం గ్రామ ప్రాంతాలకు ఎంత వ్యాపించినా పట్టణ ప్రాంతాలలో అంతతీవ్రంగా అది అక్కడ సాగటం దుష్కరం, అని ఉద్యమ ప్రవర్తకులే అంగీకరిస్తున్నారు దీనికి కారణం ఏమిటి అంటే పారిశ్రామిక ప్రాంతాలలో కలిగినంత నైతిక్యం స్వజాత్యభిమానం గ్రామప్రాంతాలలో యింకా కలగలేదు జోహాన్స్‌బర్గ్‌ను శ్వేతజాతి ప్రాంతంగా ప్రకటించి అక్కడి శ్వేతేతరులు నివాసాన్ని ఇతర ప్రాంతాలకు తరలించగలందులకై నేషనలిస్టుపార్టీ ఒక పథకాన్ని తయారుచేసి ఎత్తి వాటర్ పాండ్ ప్రాంతీయ నిర్ణయ సంఘానికి దానిని సమర్పించింది

ఆఫ్రికన్ కార్మికులు ట్రేడ్ యూనియనువిర్పరుచుటకు డానికి ప్రభుత్వం అంగీకరించదని దక్షిణ ఆఫ్రికా కార్మిక శాఖామంత్రి చెన్‌షూయిన్ గతివారం స్పష్టం చేశాడు అట్టి ట్రేడ్ యూనియన్లను మరొక ఏర్పాటు చేసుకొని వుండి నిచ్చినట్లయితే ఆఫ్రికన్లు బలిసిపోయి ఈ సత్యాగ్రహోద్యమంలో దేశాన్ని పోటికి ఒక కొలిక్కి తెచ్చి వుండే వారని ఆయన అన్నారు

పారిశ్రామిక వివాదల పరిష్కారానికి శ్వేత జాతీయుల అధ్యక్షతన క్రింద ఆఫ్రికన్లతో కూడిన కమిటీలను మూతిపెలకొల్పడం అవుతుందని ఆయన తెలియజేశారు

మద్రాసులో వర్షం

మద్రాసు, అక్టోబరు 4. మద్రాసులో నిన్న కాత్రినుండి పరిస్తూ నగరము చుట్టు ప్రాంతాలలో 8 22 అంగుళాల వాన పడ్డట్లు సుంగంబాక్కంఆబ్జర్వేటరీ తెలిపింది మీనం బాక్కం ప్రాంతంలో గత 24 గంటలలో 1-68 అంగుళాల వర్షం పడింది రెడ్‌హిల్స్ ప్రాంతంలో 80 సెంట్లు చోళవరంలో 86 పూండిలో, 75 సెంట్లు తాంబరం బాక్కంలో 1 06 అంగుళాల వాన యుండేపది రెడ్‌హిల్సు చెరువు నీటి మట్టం యీదినం 34 55అయియున్నది

తాడిపత్రి, పెనుకొండ, అనంతపురం తాలూకాలలో పరిస్థితుల పరిశీలన

అధికార అనధికార ప్రముఖులతో చర్చ: మొత్తం 600 మైళ్లు ప్రయాణంచేసే సంకల్పం

తాడిపత్రి (అనంతపురంజిల్లా) అక్టోబరు 5: అనావృష్టిదోషంవల్ల క్షామప్రమాదమునకు గురియౌతున్న రాయలసీమ జిల్లాలలోనూ, పశ్చిమోత్తర మైసూరుసంస్థాన ప్రాంతములలోనూ, పరిస్థితులను స్వయంగా చూచేందుకు ప్రధాని నెహ్రూ, నాలుగు రోజులపాటు జరుప సంకల్పించిన పర్యటనను యీవేళ ప్రారంభించారు. ఈ నాలుగు రోజుల్లోనూ సుమారు వెయ్యిమైళ్ళు ప్రయాణంజేసి, అనేకవేల గ్రామములు సందర్శించెదరు.

గత రాత్రి బొంబయి మెయిలుకు జతచేయబడిన స్పెషల్ సెలూన్‌లో, ప్రధానమంత్రి నెహ్రూ మద్రాసునుండి బయలుదేరి, యీ ఉదయం సరిగా తెల్లవారు సమయమునకు తాడిపత్రికి వచ్చారు.

తాడిపత్రి, అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకాకు ముఖ్యపట్టణం బొంబాయిమెయిలు తాడిపత్రిస్టేషన్ చేరగానే, అంతక్రితమే అక్కడ విరీక్షిస్తున్న అశేష ప్రజానీకం, భారత ప్రధాన మంత్రి దర్శనం లభించగానే జయజయధ్వానాలు చేశారు. ప్రజాప్రముఖులనేకులు నెహ్రూకు పూలమాలలు వేసిన పిమ్మట, స్పెషల్ సెలూన్‌ను గుడ్డుపైడింగు ఉంచారు.

ప్రధాన మంత్రి నెహ్రూ తాడిపత్రిలో ఒకగంటసేపు అధికార, అనధికార ప్రముఖులతోనూ, జిల్లాలోని పార్లమెంటు, రాష్ట్రశాసనసభా సభ్యులతోనూ, కడపకు అనంతరం కాలులో బయలుదేరి, తాడిపత్రి, అనంతపురం, పెనుకొండ తాలూకాల స్థితిగతులను చూచుటకు వెళ్లారు. త్రోవలోగల అయా గ్రామాలందు, మద్రాసు ప్రభుత్వంవారు ప్రారంభించిన తొమ్మిదివారణ కార్యక్రమాలను, గంజి కేంద్రాలను, తనిఖీ చేస్తారు ఈరాత్రి గడిచే రోజుల్లోనూ ప్రధానమంత్రి, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలలో, 600మైళ్ళ దూరం ప్రయాణం చేసెదరు

ఇవాళ కడప నెహ్రూ పర్యటించే అనంతపురంజిల్లాలో - మొత్తం 800 గ్రామాలలోను 600 గ్రామాలలో పర్జాలు బొత్తిగా లేవందున పంటలు, నూటికి 70 పంటలు పాడైపోయినవి ముఖ్యంగా జొన్న, సజ్జ, వేరుశెనగ, పత్తి, పంటలు దెబ్బతిన్నట్లు అధికార్ల అంచనా సెప్టెంబరు నెల లగాయతూ,

(2 వ పేజి చూడుడు)

బంగాళాఖాతంలో వాయుగుండం

ఆంధ్రజిల్లాలలో వర్ష సూచనలు

పూనా, అక్టోబరు 5: బంగాళాఖాతం ఆగ్నేయభాగంలో వాయుగుండం ఏర్పడిందనీ, ఈ ఉదయం అది కడలూరుకు తూర్పుగా 600 మైళ్ల దూరంలోవున్నదని నేటి వాతావరణ పరిస్థితిపై ఒక ప్రకటన తెలియజేస్తున్నది ఈ వాయుగుండం వాయవ్యదిశగా కదుళుతున్నదట.

కోస్తా ఆంధ్రజిల్లాలలోనూ, తమిళనాడులోనూ విరివిగా వర్షంకురిసే సూచనలు వున్నవి రాయలసీమలో కూడా కొన్ని జల్లులు పడవచ్చు

వ్యక్తులు సత్యాగ్రహాల ద్వారా రాష్ట్రం తెస్తామంటే నాకు గిట్టదు

స్వామి సీతారాం ఉద్యమాన్ని నిరసిస్తూ ప్రకాశం పంతులు యుగాది ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, అక్టోబరు 5 "ఎవరో కొందరు వ్యక్తులు ఉపవాసాలుచేసి, సత్యాగ్రహాలు జరిగించి ఆంధ్రరాష్ట్రాన్ని తెస్తామంటే వాటుగిట్టదు ప్రజలు శక్తివంతమైన ఉద్యమాలు సాగించి రాష్ట్రం స్థాపించుకోవాలి గాని వేరే మార్గంలేదు" అని టంగుటూరి ప్రకాశం పంతులుగారు నిన్నను ఇక్కడ అన్నారీ పాత్రికలో ప్రజా సోషలిస్టు పక్ష అధ్యక్షుడైన జరిగిన మున్సిపల్ ఎన్నికల సభలో మాట్లాడుతూ చెప్పారు.

ప్రకాశంగారు ఇల్లా అన్నారు - "నెహ్రూను యాచించి ఆంధ్రరాష్ట్రం తెద్దామని స్వామి సీతారాం అనుకుంటున్నట్టున్నారు ఆంధ్రులు సమర్థశక్తివల్ల నే ఆంధ్రరాష్ట్రం స్థాపించడానికి గాని ఎవరి దయా ధర్మబిచ్చాలకు మనం ఆశపడుతూడదు నేను వాళ్లు పెట్టిన షరతులకు అంగీకరించి రాష్ట్రోద్యమంలో చేరకపోతే మీ ఇంటి ముందర కంకరలో ఊరేరి ఉన్నంతవరకు ప్రాయోపవేశం చేస్తానని ఇద్దరు పత్రవాళ్లు వాకు ఉత్తరం వ్రాశారట వాళ్లు తప్పుడు సలహాలవల్ల అపని చేస్తున్నారు గాని పాపం వాళ్ళకేం తెలుసు అవిధజనసంఘ నివేదిక ఆధారం చేసుకొని ఆంధ్రరాష్ట్రం ఇవ్వకపోవడంవల్ల నెహ్రూ మంచిపనే చేశాడు. అతడు దాన్ని ఆధారం చేసుకొని రాష్ట్రాన్ని యిచ్చి ఉంటే యీ పాటికే ఎప్పుడో మనవి స్థానం నివాళి తీసిపోయేది మనకు యీ 50 కోట్ల బాకా ముదిరా రావాలి మద్రాసు మీద మన హక్కు పంగతి నిర్ధారణగా తేలాలి తెల్పకుండా రాష్ట్రం ఇవ్వడం ప్రజకు ఎంతో అనర్థమైపోయేది. మనకు పూర్తి అయిన ఆంధ్రరాష్ట్రం స్వయంపోషకమైన ఆంధ్ర రాష్ట్రం వెంటనే ఏర్పాటు కావడం కాకు ఇష్టమే"

మద్రాసు శాసనసభలో యు. డి ఎఫ్ భవిష్యత్తును నిర్ణయించడానికి ఈ నెలఖరలో శాసనసభ్యుల సమావేశం జరుగుతుందని ప్రకాశంగారు అన్నారు

రాయలసీమలో నెహ్రూ పంచాదాన్ని గూర్చి ఇల్లా అన్నారు "అయితే కాంగ్రెసు దుష్పరిపాలనవల్ల ప్రజలకు తిండి, గుడ్డలేకుండా పోయి వని తింటానికి అవసరమైన ఏ వస్తువు గాని దొరకుండా పోయింది రాయలసీమకు నెహ్రూ ఎప్పుడో వచ్చి ఉండవలసింది నైనవాళ్లు, రప్పా వాళ్ళు ఆహారధాన్యాలు, డబ్బు పంపుకొండటం మాని, ఆయన బయలుదేరారు"

"ప్రజాసోషలిస్టు పక్షాల కలయిక ప్రజలకు సేవ చెయ్యడం కోసమే జరిగింది. నిజమైన ప్రజారాజ్యాన్ని స్థాపన చెయ్యడమే మా పార్టీ లక్ష్యం ఈ పార్టీగూడా కాంగ్రెసు అవలంబించిన మార్గాన్నే పడితే ఇది నిరాశం పొందుతుంది. కాంగ్రెసువలె ప్రజాదృష్టి లేక విధానాలు అవలంబిస్తే ప్రజావిశ్వాసం అంతరిస్తుంది ప్రజాసేవ చెయ్యదలిచిన ప్రజా సోషలిస్టు పక్షాన్ని ప్రజలు బలపరచాలి ప్రజాప్రతినిధులమైన కాంగ్రెసు ప్రభుత్వాలను తీసివేసి ప్రజలు నిజమైన ప్రజారాజ్యాన్ని స్థాపించాలి"

శ్రీ టి జగన్నాథరావుగారు స్టాలిన్ చెప్పింది వాదంగా భారత కమ్యూనిస్టులు స్వీకరిస్తూ ఉంటారనీ, దేశద్రోహకరమూ, జాతి వ్యతిరేక యుతియూ అయిన కమ్యూనిస్టులను బలపరచరాదనీ, ప్రజా సోషలిస్టులనే బలపరచాలనీ అన్నారు

డా॥ తెన్నేటి విశ్వనాథరావుగారు ప్రజా సోషలిస్టుపార్టీని మున్సిపల్ ఎన్నికల్లో బలపరచాలన్నారు కొన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పాక అభినందనాలతో సభ ముగిసింది

నౌకాభంగంలో 19 మంది బ్రిటిష్ నావికుల మృతి

లండన్, అక్టోబరు 5. బార్బడోస్ అనే బ్రిటిషు నౌక సౌత్ గ్రీన్‌లాండ్ తీరంలో భగ్నమై 19 మంది నావికులు మరణించినట్లు తెలుస్తున్నది

రాజప్రముఖుల వ్యవస్థ మార్పు

సామరస్యంతో జరగాలని నెహ్రూ అభిభాషణ

మద్రాసు, అక్టోబరు 5 "రాజప్రముఖుల సమస్య కాల్పనికంగా పరిష్కారమైనదనేదానికి కొంత మార్పులు జరగాలని అనుకుంటాను సౌహార్దమైనంతవరకు, సహకారవంతంగానే ఇవన్నీ జరుపవలదాను" అని భారతప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ నిన్న సాయంత్రం రాజభవనంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో రాజప్రముఖుల సమస్యనుగూర్చి అడిగిన ప్రశ్నకుసమాధానంగా చెప్పారు వారు ఇల్లా అన్నారు.

"ప్రభుత్వం ఏమన్నామార్పులు చేయదలచిన ఇదివరకు చేసిన వాగ్దానాలను తేలిగ్గా తిరగదోడటం మర్యాదగాదు పూర్తిసంప్రతింపులు జరిగి సౌహార్దమైనంత అంగీకారం ఉంటేనేగాని ప్రభుత్వం ఏమార్పూ చెయ్యదల చుకోలేదు"

కాశ్మీర్ సమస్యను సౌమ్యమార్గాన పరిష్కరించాలన్నదే మనవాంఛ

ప్రతిపక్షులు దౌర్జన్యానికి దిగితే అంతు చూస్తామని ప్రధాని నెహ్రూ హెచ్చరిక

మద్రాసు, అక్టోబరు 5 "కాశ్మీరును గూర్చి భారతప్రభుత్వ విధానం మొదటినుంచీ ఇప్పటివరకు నిష్కర్షగానే వుంది యుద్ధాన్ని వారించడం సామరస్యమార్గాన వ్యవహారం పరిష్కారం చేసుకోవడం ఒకవంక, మరోవంక బాధ్యతలను నిర్వర్తించుకోవడం ఇంతే" అని భారత ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ నిన్న సాయంత్రం రాజభవనంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ నెహ్రూ ఇల్లాఅన్నారు — "1948 ఆగస్టు, జనవరి 49 లోనూ యు 25 కమిషనువారు చేసినరెండు తీర్మానాలను మేము ఆమోదించాము ఇప్పటికీ ఆమోదిస్తున్నాము. వాటివి జాటిపోవడానికి కూడా యత్నాలు జరిగినవి పాకిస్థాన్ దౌర్జన్యంచేసిందనీ, భారతదేశానికి రక్షించవలసిన బాధ్యత ఉన్నదనీ అనిపిస్తున్నయి. ముందు పాకిస్థాన్ సైన్యాల సహాయం సైన్యాలు తొలగాలనికోరబడింది ఏ పని జరగడానికైనా ముందు అది ఆవసరం. కనీసపక్షంగానైనా మించి తమ సైన్యాలను సైతికంగానూ కాజకీయంగా గాని తగ్గించడానికి మనంఅంగీకరించ లేము పాకిస్థాన్ సైనికులు ఒక్కడుండడానికి మనకు ఒప్పుకోలేము ఉండడానికి వారికి హక్కు ఏ విధంగానూలేదు ఒప్పుకుంటేపాకిస్థాన్ దౌర్జన్యంచెయ్యలేదన్నట్లు అవుతుంది. కాశ్మీరభద్రతకు భంగం వచ్చేట్టు వర్తించలేము అందులోనే సెక్యూరిటీ కౌన్సిలును, యితరదేశాలను కెదరించడానికి యుద్ధం యుద్ధంలానే వివాదాల మధ్యను పిలబడుతూ వుంటాయి. అయితే మనసైన్యాలను యుద్ధవిరమణ వాటికి వాటిలో 1/5 వరకు తగ్గిస్తామని అన్నాము యుద్ధ మార్గానికాక శాంతిమార్గాన పరిష్కారాన్ని వాంచిస్తున్నామని పదే పదే చెబుతూనే వున్నాము పాకిస్థాన్ గాని, వారి సహాయసైన్యాలుగాని మళ్ళీ యుద్ధము మొదలు పెడితే అది చాలావరకు పెరుగుతుంది. అదిమాకు ఇష్టంలేదు అయితే ఎట్టి దౌర్జన్యాన్నికాని తుదముట్టే ఎదిర్చితీరుతాము."

కరువుభత్యంలో సగభాగం జీతంలో కలపాలని సిఫార్సు

రు 750 కు మించని వేతనాలుగల కేంద్రప్రభుత్వోద్యోగులకు వర్తింపు: గాడ్గిల్ కమిటినివేదిక

న్యూఢిల్లీ, అక్టోబరు 4 భారత ప్రభుత్వోద్యోగులకు యిప్పుడిస్తున్న కరువుభత్యంలో సగభాగమును జీతంలో కలిపివేయాలని గాడ్గిల్ కమిటీవారు సలహా యిచ్చారు 750 రూపాయలకు మించని జీతాలవారికి, కార్మికులకు, మధ్యతరగతి ఉద్యోగులకు యిదివర్తిస్తుంది.

1949, 51 సం॥రములలో తక్కువ జీతాలవారికి ప్రభుత్వంవారు తాత్కాలికంగా పెంచిన అలవెన్సులను జీవితవ్యయసూచీ 305 కు వచ్చేవరకు తగ్గించగూడదనిగూడా కమిటీసూచించింది.

ప్రభుత్వంవారు ఈ సూచనలను అంగీకరిస్తే ప్రభుత్వానికి వార్షికంగా 6 కోట్ల రూపాయలు అదనపు భారం తగులుతుంది కేంద్రప్రభుత్వోద్యోగులు 15 లక్షలకు పైగా లాభపడతారు. 750 రూపాయలకు మించిన జీతాలవారికి, దాదాపు 4 వేలమందికి లాభం వుండదు

కమిటీవారి సలహాలను అనుసరించి పింఛనులు, కంట్రిబ్యూటరీ ప్రావిడెంటుఫండు, గ్రాట్యుయిటులుగూడా పెరుగుతవి ఇండ్ల అద్దెల అలవెన్సులు గూడా పెరుగుతవి ఇప్పుడు ప్రభుత్వోద్యోగులకు యిస్తున్న సౌకర్యాలను తొలగించకూడదని గూడా కమిటీవారు సూచించారు.

కమిటీసభ్యులలో అధికభాగం ఈ సూచనలను ఆమోదించారని, ఒక్కరు గురుస్వామిగారు మాత్రమే మెజారిటీ అభిప్రాయంతో ఏకీభవించలేదని తెలుస్తున్నది.

గతి జూలైలో మాజీ మంత్రి గాడ్గిల్ అధ్యక్షతను నియమించబడిన ఈ కమిటీలో శ్రీ ఎన్. గురుస్వామి, ఖండూభాయ్ దేశాయి, కె దయాల్, శ్రీ పి. ఎన్ పాస్టాజా, ఎస్ కె ముజందారు గారలు సభ్యులు ముజందారు కమిటీ కార్యదర్శిగా వ్యవహరించారు.

హైదరాబాదు ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

సికిందరాబాదు, అక్టోబరు 4 హైదరాబాదు ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు 9వ తేదీనాడు ఢిల్లీకి వెళ్లుతారు. అక్కడ యూనియన్ ఆర్థికమంత్రి సి. డి. దేశముఖ్‌గారిని కలుసుకొని, హైదరాబాదు పంచవర్ష అభివృద్ధి ప్రణాళికకు ఆర్థికసాయం విషయమై వారితో మాట్లాడుతారు. తదుపరి 13, 14 తేదీలలో జరుగనున్న ఆర్థికమంత్రుల సభలోకూడ పాల్గొంటారు ప్లానింగుకమిషన్ పర్యుయలను కూడా కలుసుకొని హైదరాబాదులో తాము తలపెట్టిన కాలువారీ పంచ్కరణలను గురించి వారితో సంప్రతింపులు సాగించివస్తారు.

కాశ్మీర్ సమస్య: గ్రాహాంని వేదికపై చర్చకు 8-నమండలి సమావేశం?

తొలిరోజున మధ్యవర్తి కృషి సమీక్ష మాత్రమే

ఐక్యరాజ్యకార్యాలయం, అక్టోబరు 4 కాశ్మీర్ సమస్యను గురించి డా॥ గ్రాహాం సమర్పించిన చతుర నివేదికను చర్చించడానికి భద్రతామండలి అక్టోబరు 13 వ తేదీన సమావేశం కావాలని ఐక్యరాజ్య కార్యాలయం మండలికి సూచించినట్లు తెలుస్తున్నది

భద్రతామండలికి, యీ నెల, భారత ప్రతినిధి అయిన హెర్మన్ సాంటా క్రజ్ అధ్యక్షుడ వహిస్తున్నారు మండలి ఏ తేదీన సమావేశం కావాలి అనే విషయమై ఈ హెర్మన్ సాంటా క్రజ్ కు ఇండియా పాకిస్థాన్‌ల ప్రతినిధులకు ఈ వారాంతాలో సంప్రతింపులు జరిగాయి.

పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ న్యాయార్థుకు అక్టోబరు 13 వ తేదీకి గానీ రాలేరుట అందువల్ల అక్టోబరు 13 వ తేదీన మండలి సమావేశంలో చర్చ అంటూ ఏమీ జరగదు డా॥ గ్రాహాం వారి సమావేశంలో ఇంతవరకు జరిగిన రాయబారాలను సమీక్షిస్తూ ఒక ప్రకటన మాత్రం చేస్తారు "అపరిష్కృతంగా వున్న తిక్కిన ఒక్క అర్థాంశాన్నీ కూడా" త్వరలో పరిష్కరించవలసిన అవశ్యకతనూ గురించి పభ్యులకు అయిన గట్టగా హెచ్చరిక చేయగలదనిగూడా అనుకుంటున్నారు అంతటితో సమావేశం వాయిదా వేయబడుతుంది భద్రతామండలి మళ్లీ 10 వ తేదీనో 11 వ తేదీనో సమావేశమయి నివేదికమీద చర్చ జరుపుతుంది

జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభమైతే, యిక ఆతర్వాత పభ్యులెవ్వరికీ తీరిక వుండదు, అందువల్ల ఈ లోగానే యీ వ్యవహారాన్ని గురించి చర్చించడానికి మండలి సమావేశం కావాలని పాకిస్థాన్ సూచించిందట దీనిమీద ఐక్యరాజ్య సమితి కార్యాలయం మండలి సమావేశానికి తాత్కాలికంగా ఈ తేదీ నిర్ణయించింది

సోషలిస్టు ప్రజాపార్టీల కలయిక శుభప్రదం

దేశంలో ఒకపక్షం తగ్గినా తగ్గినట్లేనని భారతప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

మద్రాసు, అక్టోబరు 5 "ప్రజా సోషలిస్టుపార్టీల కలయిక శుభావహం అయితే ఈ రాష్ట్రంలో పరిస్థితి భిన్నంగాఉండి అందులో వుండే విధానాలను పైరుధ్యాలను వేరెత్తి చూపడం సాధనికాదు అది వారికి సంబంధించినది ఒకపార్టీ తగినా తగ్గడమేదేవ్యక్తితో నేను అది మంచిదనుకుంటున్నాను" అని భారత ప్రభుత్వ ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ నిన్న సాయంత్రం రాజభవనంలో జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రజా సోషలిస్టు పక్షాల విలీనీకరణను గూర్చి అడిగగా చెప్పారు.

వారు ఇల్లా అన్నారు "సోషలిస్టు పార్టీలోను, ప్రజాపార్టీలోను ఉన్నవారు చాలామంది మా కాంగ్రెసులో ఉండిన సహచరులే వారికి మా మీద సౌహార్దం చాలాఉంది వీలైనంతవరకు వారి సహకారాన్ని నేను అభిలషిస్తున్నాను వారు ప్రభుత్వాన్ని విమర్శిస్తే వారు బాధలేదు పంచవర్ష ప్రణాళిక మున్నగు ఇతర ప్రణాళికలో వారు సహకారం కాపాడ్యదిగిన రంగం ఎంతోవుంది ప్రతిఘటన ఉంటుంది ప్రతిఘటన లేంటే ప్రతి మంచిపనికీ అడ్డుకోవడం అని అర్థం కాదు"

ప్రతిదేశంనుంచీ విదేశీయ సేనలను ఉపసంహరించాలి

ఆసియా, పసిఫిక్ రాజ్యాల శాంతిసభలో భారతప్రతినిధి డా॥ కిచ్లూ ఉద్బోధ

హాంకాంగ్, అక్టోబరు 5 అన్నిదేశాలనుండీ విదేశీ సైన్యాలన్నిటినీ ఉపసంహరించాలని భారత ప్రతినిధి డా॥ సైఫుద్దీన్ కిచులూ నిన్న పెగింగు ఆసియా, పసిఫిక్ శాంతి సభలో కోరినట్లు సమవైనావార్తాసంఘము ప్రకటించింది

యూరప్ భారత శాంతి ఉద్యమ కార్యకర్తయిన డా॥ కిచ్‌లూ విజ్ఞానానికి, ఆర్థిక విషయాలకు సంబంధించిన ప్రభావాన్ని ప్రదేశము సమర్పించారు

కొరియా, మలయా, వైట్ బాములలో [illegible] నిర్వహించాలని, వివిధ దేశాలకు సైన్యాలకు రాయబార వర్గాల ద్వారా సన్నిహిత సంబంధాలు యేర్పడాలని ఈ నివేదిక కోరుతున్నది ఒక దేశపు రచయితలు, చిత్రకారులు, పత్రికా రచయితలు ఉపాధ్యాయులు సాంఘిక సేవకులు, శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, కార్మికులు, కర్షకులు, కళ్పులు, నటకులు, గాయకులు మున్నగువారితో కూడిన రాయబార వర్గాల అధ్యక్షులు కొరియన్ భారత రాయబారవర్గాల అధ్యక్షులను, సంఘాలను నేదికవద్దకు ఆహ్వానించారు భారతశాంతి ఉద్యమ పక్షమున భారత మహిళలు కొరియన్ స్త్రీ ప్రతినిధులకు బహుమానాలు సమర్పించారు అనురాగ సూచికంగా వారిపై పుష్పవర్షం కురిపించారు కొరియన్ స్త్రీల చేతులకు గాజులు తొడిగారు.

నిన్నటి ఉదయం సమావేశానికి కాథలిక్ విక్టర్ కేస్సు (మెల్‌బోర్న్) అధ్యక్షత వహించారు 'మా దేశంలో విదేశీయులకు ఒక్క సైనికస్థావరమైనా వుండకూడదు' అని జపాన్ ప్రతినిధితో తోకమీదా పలికిలో కొందరు ఆటుతరువాతి జపానీస్ పునరాయుధధారణమును గూర్చి రెజి॥ కేస్సు అనుబంధ నివేదికను సమర్పించాడు. పెసిఫిక్‌లో ప్రారంభించబడుతున్న యుద్ధానికి జపానుతో ప్రత్యేక సంధి చేసుకోడము, అన్‌జస్ వప్పందము, అమెరికన్ పసిఫిక్ వప్పందము మూడూ అంగాలవ్వాగా జపానును కేంద్రంగా చేసుకొని అమెరికా పసిఫిక్‌లో శాంతికి భంగం కలిగించాలనుకున్నదని" రెజి॥ కేస్సు అన్నాడు.

ముఖ్య మేధాకేంద్రాల్లో చెన్నపట్నం ఒకటి

ప్రధాని నెహ్రూ అభిప్రాయం

మద్రాసు, అక్టోబరు 4 అప్పుడప్పుడు అయారాష్ట్రాలను చూస్తూ ఉండాలని జనవరిలో అనుకున్నాను మద్రాసు ఇంతకుముందే రావాలనుకున్నాను గాని సాధ్యపడలేదు ఈ నగరానికి కారాకు ప్రాధాన్యం ఇస్తున్నాను దక్షిణభారతానికేగాక యావద్భారతానికి మేధాకేంద్రమైన పట్టణాల్లో ఇది ఒకటి నేను ఉత్తర హిందూస్థానంలో ఉంటున్నందువల్ల, దక్షిణ భారతం వారికి ఉత్తర భారతం వారికి కారాకోలు సన్నిహిత సంబంధం అవసరం అందువల్ల ప్రధానంగా నేను ఇక్కడకువచ్చాను అదీగాక ఈ పారి రాయలసీమ చూడాలని గూడా వచ్చాను" అని ప్రధానమంత్రి నెహ్రూ నిన్న రాజభవనంలో జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రజా సోషలిస్టు పక్షాల విలీనీకరణను గూర్చి అడిగగా చెప్పారు.

టైగర్ - జర్మనీ డీసిల్ యింజన్లు
6 హార్సు పవరు రు 1350/-
10 " " రు 1850/-
22 " " రు 2650/-
ఒరిజినల్ పార్టులు మరియు గోడౌను దెలవటికి వెంటనే వస్తువు చేయబడును వివరము కొరకు అనుమతింపబడిన డీలర్లు: ఫోనిక్సు సిండికేటు, కాస్మోపాలిటన్ వీధి, కెజవాడ లేదా "PHOENIX"

భరత నాట్యోద్ధరణకు కళాక్షేత్రం కృషి

ప్రధాని నెహ్రూ ప్రశంస

మదరాసు, అక్టోబరు 5 భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అడయారు కళాక్షేత్రశాస్త్రబద్ధమైన సంగీతము భరతనాటకళల ప్రాశస్త్యమును రక్షించి నిలబెట్టుటకు చేస్తున్న కృషిని ప్రశంసించి మెచ్చుకొన్నారు.

పండిత నెహ్రూ గారు ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారి, డా॥ సి పి రామస్వామి అయ్యర్ గార్లతో కలిసి బాదాపు ఒకగంటసేపు కళాక్షేత్ర బాలురు బాలికలు నేర్చిన నృత్యప్రదర్శనము వీక్షించారు.

శ్రీ సి పి రామస్వామయ్యర్ గారు నెహ్రూ గారికి స్వాగత మొసగుచూ కళాక్షేత్ర భరతనాట్యము సంగీతము నేర్పుటకు, నేతపని గజపుటకు స్థాపించ ఇష్టియున్నదని మాంటిస్సోరిస్కూలు కూడా యీ సంస్థ నిర్వహిస్తోందని చెప్పారు.

భరతనాట్యకళ క్షీణించకుండా ఉద్ధరించే తలంపుతో ముఖ్యముగా యీ కళాక్షేత్రము శ్రీమతి రుక్మిణీదేవి ప్రారంభించి సర్వప్రయాసలకు ఓర్చి దానిని నిర్వహిస్తున్నారని అన్నారు భారతి ప్రధాని కళాక్షేత్రము వచ్చి సంస్థ కార్యకర్తలకు ప్రోత్సాహ పోవ్వదలచినందుకు కృతజ్ఞతను తెలిపారు.

పండిత నెహ్రూ గారు భరతనాట్యమును కొంతసేపు వీక్షించిన మీదట మాట్లాడుతూ యిల్లా చెప్పారు

"క్షణము తిరిగి మరోమారు కళాక్షేత్రము సందర్శించి బాల బాలికల నృత్యమును చూడగల్గినందుకు పరమానందమగుచున్నది నాకు కళాక్షేత్రలో శిక్షణము లేనందున వాట్యం చేయడంగాని పాడడంగాని రాదు యదు అయితే నాట్యము చూచి మెచ్చుకోగలను మన పూర్వకాలపు భరతనాట్యమును ఉద్ధరించే ప్రయత్నం యిటువల కొంత జరిగి భారత దేశంలో నేగాక విదేశాలలో పయిరం మెప్పు పొందుచున్నది ఇది జరగడం శుభానికి మంచి అదృష్టమే అవవలెను

భరతనాట్యం అవినీతి కరమయిన దనే భావంతో దానిని అణచివేయటానికి మనక విశేషమైన ప్రయత్నం జరిగినదని శ్రీ రాజాజీ నాతో ఇంతకు ముందే చెప్పారు. నిజంగా ఆ ప్రయత్నమే ఫలించియున్నట్టయితే యీ గొప్పకళకు తీరనివిషం కలిగియుండెడిది ఆ ప్రయత్నం సఫలం కాకపోయినందుకు నాకు సంతోషమగుచున్నది కళాక్షేత్ర భరతనాట్యం ప్రాశస్త్యం కొన్నత్యమును రక్షించి నిలబెట్టుచున్నందుకు చాలా ప్రశంసింపదగ్గ విషయం శాస్త్రబద్ధమైన సంగీత నృత్యములతోపాటు దేశంలో కొన్ని మిశ్రమ రకాలు కూడా బయల్దేరియున్నది వాటిని నేను ఆక్షేపించను ఎన్ని మిశ్రమపద్ధతులున్నూ శాస్త్రబద్ధమైన పద్ధతియొకటి యుండవలెను కావున అట్టిపద్ధతిని రక్షించేపని కళాక్షేత్రంలో జరుగుట నిర్వహించవలసి యున్నది ఒకగంటసేపు పరమానందముతో మనమందరము నృత్యప్రదర్శనము వీక్షించాము మీకు జయము కలుగుగాక యని కోరుతున్నాను"

నెహ్రూతో తమిళ కాంగ్రెస్ అధ్యక్షుని గోష్ఠి

మద్రాసు, అక్టోబరు 4 తమిళ కాంగ్రెసు అధ్యక్షులు డా॥ పి సుబ్బరాయన్ గారు ఇవాళ మధ్యాహ్నం 8½ గం లకు పండిత జవహర్ లాల్ నెహ్రూ రాజభవనంలో దర్శన మిచ్చారు రాయలసీమ ఆహార ధాన్యాలు అందచేయవచ్చిన 4 గం లకు పోనియాట్ కార్మికసంఘ కార్యవర్గం నెహ్రూను కలుసుకున్నారు

సబర్మతీ జైలులో అగ్ని ప్రమాదము

అహ్మదాబాదు అక్టోబరు 4 సబరతీ సెంట్రల్ జైలులో స్త్రీలు నిద్దురగతరాత్రి నిప్పంటుకున్నది, అగ్నిమాపకదళంవారు 9 గంటలు కృషి చేసి మంటలను చల్లార్చారు అగ్ని ప్రమాదకారణం తెలియలేదు

'ఎండెవర్' వ్యాపారపోటీలో భారతీయ విద్యార్థి విజయం

'ఎండెవర్' వ్యాపరచనా పోటీలో ఈ సంవత్సరం వచ్చిన బహుమతులలో ఒకటి బొంబాయి వాస్తవ్యుడైన లాయ్ అనే 18 సంల వయసు విద్యార్థికి వచ్చింది

'ఎండెవర్' సైన్సు విషయములకు సంబంధించి ఇంటీరియల్ కెమికల్ ఇంప్లస్ట్రీస్ వారిచే ప్రచురింపబడుచున్న ఒక ఉత్తమ త్రైమాసికపత్రిక దీనిని వీరు ఇంగ్లీషులోను హిందులు ఇతర భాషలలోను ప్రచురిస్తున్నారు ఈ వారిక పోటీ యువశాస్త్రవేత్తలను ప్రోత్సహింప నుద్దేశింపబడి 1950 లో ప్రారంభించబడినది పత్రికాలక్షేపం కోసం 'ఓపెన్ గ్రాఫ్' అనే విషయం మీద లాయ్ వ్రాసినవ్యాసానికి అతనికి తొలబది తొలంపుగా ఈ బహుమతి చేకూరింది. లాయ్ డల్హౌసీ కాలేజి విద్యార్థి, ఇప్పుడు లండన్ సెంట్ గైల్స్ ఆసుపత్రిలో డాక్టరు చదువుచున్నాడు. ఈయన తల్లి బారిస్టరు ప్యాసయిన భారతీయ స్త్రీలలో ప్రథమురాలు.

'ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై నేను ఇప్పుడు కొత్తగా చెప్పదగినదేమీ లేదు'

స్థూలంగా ఒక ఒప్పందం అవసరమని ప్రధాని నెహ్రూ పునరుద్ఘాటన

కిద్వాయ్ పథకం సంగతి తనకేమీ తెలియదని పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటన

మద్రాసు, అక్టోబరు 5 "ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గూర్చి నేను కొత్తగా చెప్పదగిన సంగతేమీ లేదు ఈ సందర్భంలో ప్రముఖులైనవారితో నేను ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతూ, దర్శిస్తూ, సంప్రతిస్తూ ఉన్న మాట వాస్తవం నేను సులభమైనపరిష్కారమార్గాన్ని గూడా సూచించాను ముందు స్థూలమైన ఒప్పందం కుదరాలి అలాంటిది ఏదైనా కుదిరితే కేంద్రప్రభుత్వం దాన్ని ఆమోదించేముందు ఆర్థిక పరిస్థితులు ఇతర ప్రధాన విషయాలన్, పరిశీలించవలసి వుంటుంది" అని భారతప్రభుత్వ ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ నిన్న సాయంత్రం రాజభవనంలో జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో అంధ్రపత్రిక ప్రతినిధి ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్నిగూర్చి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు మాప్రతినిధి అడిగినప్రశ్నలు శ్రీనెహ్రూ ఇచ్చిన సమాధానాలు ఈ క్రింద ప్రచురిస్తున్నాము

హైద్రాబాదు రాజ్య విభజన లోపం ఆంధ్రులకు చేసారంటి ప్రజలు గాదనీ రాజకీయ పక్షాలేనీ, తాము హైద్రాబాదులో చెప్పినటుల ప్రకటింపబడిన వార్త నిజమని,అల్లాఅయితే ప్రజాప్రాతినిధ్య సంస్థ అయిన హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు చిరకాలంగా భాషాప్రయుక్తంగా హైద్రాబాదును విభజించాలని కోరడం లేదా అన్నప్రశ్నకు పండిత నెహ్రూ ఇల్లా సమాధానం ఇచ్చారు -"మేమరాజకీయ పక్షాల అందరికీ చెప్తున్నవి గాని, ప్రజలు గాదని చెప్పినమాట ఉన్నమాటే నిజానికి విశ్వకళా పరిషత్తు హిందీ విశ్వకళాపరిషత్తుగా మార్చే సందర్భంలోగాని హైద్రాబాదు విభజనను గూర్చి అవలేదు అయితే ప్రస్తుతసమయంలో హైద్రాబాదు రాజ్యాన్ని విభజిస్తే అది హైద్రాబాదుకే గాక, పరిసర ప్రాంతాలకు, యావత్తూ దక్షిణాపథానికే అపకారం అవుతుందని నేను దృఢంగా నమ్మతున్నాను అందువల్ల అనేక సమస్యలు బయలు దేరి వాస్తవమైన అర్థికాభివృద్ధి ఏమీ జరగకుండా ఆలస్యం అవుతుంది.

భాషారాష్ట్రముల ఎన్నికల ప్రణాళిక

మరి కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో భాషాప్రయుక్తరాష్ట్ర విభజనమలులు చేస్తేఒక హంశంగా చేర్చిందికదా అని ప్రశ్నించగా నెహ్రూ ఇలా సమాధానం ఇచ్చారు "భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకు, హైదరాబాదు విభజనకు సంబంధమేమీ భాషారాష్ట్ర నిర్మాణం ఎన్నికలప్రణాళికలో ఉన్నది కాంగ్రెసు భాషారాష్ట్ర నిర్మాణ సిద్ధాంతాన్ని ఆమోదించింది అయితే భాషారాష్ట్ర నిర్మాణంగాని, మరి ఏ ఇతర హంశంగాని దేశంలో ఉండే ఇతర సమస్యలదృష్ట్యాను, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యాను అమలుచేసేముందు పర్యాలోచన చెయ్యవలసి ఉంటుంది దేశంయొక్క ఆర్థికాభివృద్ధికి ఏవిధంగా త్వరితంగా ఏ పని ముందుజరగా లన్నదీ చూడాల్సివుంటుంది. 15, 20 ఏండ్లు తర్వాతి పరిస్థితి ఎల్లావుంటుందో ఇప్పుడు నేను చెప్పలేను"

ఆంధ్రరాష్ట్రాన్ని గూర్చి ఒక్కముక్క ఏమైనా చెబుతారా అనగా శ్రీ నెహ్రూ చిరునవ్వుతో "ఇంతసంగతి ఏముంది చెప్పటానికి" అన్నారు. రాష్ట్రనిర్మాణానికి సంబంధించిన ఒప్పందాన్ని సాధించడానికి తాము తొడ్పడతామని వాగ్దానమిస్తున్నారు గదా అనీ, ఇందు నిమిత్తం ఉత్తరప్రత్యుత్తరాలు గూడా జరుపుతున్నామని ప్రకటించారనీ, అవ్యవహారం యెంతకు ముందుకు జరిగిందనీ అడిగిన ప్రశ్నకు నెహ్రూ ఇల్లా అన్నారు "ఆవును ఒప్పందంనిమిత్తం ప్రముఖులతో నేను మాట్లాడుతున్నాను మాట్లాడాను ఉత్తరప్రత్యుత్తరాలుకూడా జరిపాను ఇందుకు సంబంధించినవారు స్థూలంగా ఒక సమాధానానికి రావడమే రాష్ట్ర నిర్మాణానికి సులభమార్గమని నేను సూచించాను అది సంగతి ఇవాళ చెబుతున్నాను అంతికుమించి శీఘ్రగా నే నేమీ చెప్పలేను మొగల్ సామ్రాజ్యంలోని పాదుషాలవలె ఢిల్లీలో కూర్చొని ఒక 'ఆంధ్రరాష్ట్ర ఫర్మాన్' జారీ చెయ్యమంటే అది వాస్తవాన్ని అయ్యేదికాదు"

కిద్వాయి ప్రణాళిక

పట్ బి ఎన్ రావు స్కీము ఆధారంగా కిద్వాయిగారు సూచించిన ప్రణాళికపట్ల చాలామంది ఆక్షేపాన్ని వెల్లడించినందు వల్ల కేంద్రప్రభుత్వం దాన్ని అమలుచెయ్యడానికి చర్యతీసుకుంటుందా అన్న ప్రశ్నకు పండిత నెహ్రూ ఈ విధంగా బదులు చెప్పారు "అసలు కిద్వాయి ప్రణాళిక అనేదేమిటో నాకు తెలియదు ఆయన వాతో చెప్పలేదు ఎక్కడ ఏమి చెప్పాడో నాకు తెలియదు' విజయవాడలో పత్రికాప్రతినిధులతో సూచించినవిషయాలను ఉదహరించగా శ్రీ నెహ్రూ "ఏ ఒప్పందం గాని, ప్రణాళికగాని కేంద్ర ప్రభుత్వం అమలుచెయ్యడానికి ఒప్పందం ఒక్కటేగాక, ఆర్థికమూ, మున్నగు ఇతర ప్రధాన పరిస్థితులను పరిశీలించవలసి ఉంటుంది."

విదేశవలసల్లో దౌర్జన్యాలు

నెహ్రూ హెచ్చరిక

మద్రాసు, అక్టోబరు 5 "భారతదేశంలో ఇంకా విడిరాజ్యాల క్రింద ఉన్న ప్రాంతాలనుగాని, ముఖ్యంగా అక్కడి ప్రజోద్యమిలను తీవ్రంగా అణుచుస్తున్నప్పుడుగాని భారత ప్రభుత్వం చూస్తూ కూర్చలేదు ప్రశాంతి పరిస్థితులు ఏర్పడటానికి అవ్వటే ప్రభుత్వాలు దోహదం చెయ్యనప్పుడు ప్రజాభిప్రాయసేకరణ జరుగజాలదు" అని భారత ప్రధానమంత్రి పండిత నెహ్రూ నిన్న రాజభవనంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు

ఫ్రెంచి, పోర్చుగీసు ప్రాంతాల్లో జాతీయశక్తులను అణచివెయ్యవెంభారత ప్రభుత్వం సహించలేదనీ, ప్రజాభిప్రాయ నిర్ణయం ప్రకారం వారి భవిష్యత్తు నిర్ణయించడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదనీ, అని భారతదేశ అంతర్భాగం గాక తప్పదనీ నెహ్రూ అన్నారు ప్రజాభిప్రాయ సేకరణ జరగడానికి తగిన పరిస్థితులు అక్కడలేవని నిష్పాక్షిక పరిశీలకులే చెప్పిఉన్నారని నెహ్రూ అన్నారు.

చెన్నరాష్ట్రంలో ముస్లింలీగు ఉనికి

నెహ్రూ నిరసన

మద్రాసు, అక్టోబరు 5 ముస్లింలీగుకు అధికంగా ప్రోత్సాహం ఇచ్చి ఉత్తరప్రదేశ్‌లో అది ఏర్పాటు అయిపోగా నెమ్మదిగా రాష్ట్రంలో అది జీవించి ఉండటం తమకు ఆశ్చర్యకరంగా ఉన్నదనీ, ఆ యా మత సంస్థులను ప్రభుత్వం పరిహించినా, రాజకీయ ప్రయోజనాలను సాధించడానికి తమ సిద్ధాంతాన్ని పురస్కరించుకొని వేలసిన పార్టీలు రాజ్యాంగానికి విరుద్ధం అయినందున ప్రభుత్వం ఎంతమాత్రం సహించదని పండిత నెహ్రూ నిన్న సాయంత్రం రాజభవనంలో జర్గిన, పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు "ఈ ముస్లింలీగు ఉనికి చరిత్రకు విచిత్రమైన చిహ్నం ప్రస్తుతానికి సంబంధించిందిగాదు ఈ రాష్ట్రి ముస్లింలు కాలపరిణామాన్ని గుర్తెరుగలేదన్న మాట అల్లాఅని మేము ఈ పార్టీలను నిషేధిస్తామని అనుకోరాదు అని గుర్తర్తనకు పూనుకుంటే నిషేధించకతప్పదు ప్రభుత్వంఅట్టిరాజకీయ ప్రయోజనాలను సాధించుకోతగిన కతలను గురించదు ప్రోత్సహించదు అట్టి వారితో ఎట్టి ఒప్పందం గూడదని కాంగ్రెసు తీర్మానంఉంది మద్రాసు ముస్లింలీగుతో తమిళనాడు కాంగ్రెసు ఒప్పందం చేసుకున్న వార్త వచ్చినప్పుడు ఆ సంఘాధ్యక్షుని పలహారు వ్యాయంగాను సంప్రదింపులు జర్గిన మాట వాస్తవమేగాని లీగు నాయకులు అతిథులుగా కలిసిన ప్రకటనలు చేశారని డా॥సుబ్బరాయన్ గారు నాకు చెప్పారు

హిందూ, ముస్లిం శిక్షులు ఏవైతే వర్గంలో గాని ఒప్పందాలు కూడదని ప్రదేశ్ కాంగ్రెసులకు ఇదివరకే చెప్పిఉన్నాము"

ఆటంబాంబు ప్రయోగం

అథెన్స్, అక్టోబరు 4 బ్రిటిష్ శాస్త్రజ్ఞులు మాంట్ బెల్లో దీవులలో యిక వేసే అణ్వస్త్రాలేవీ ప్రయోగించరనీ, వాటి జరపుతున్న ప్రయోగాలు ప్రస్తుతానికి ఇంతటితో సమాప్తం అయినట్లేనని కథనం విడుదల చేస్తున్నారు

హిందూ మహాసముద్రంలో పేరేయిం కక్కడైనా ఇటి ప్రయోగాలు జరుపుతారా అన్నది తెలియదు ఈ పరిశోధనలలో పాల్గొన్న శాస్త్రజ్ఞులు వచ్చే వారం ఆథెన్సోమీదుగా స్వదేశానికి తిరిగి వెళ్లిపోతారు.

నిన్న బ్రిటన్ చేర్చిన అణ్వస్త్రం అమెరికకలు చేర్చిన పెద్ద ఆటంబాంబు కున్నంతశక్తి వుందనీ, అంతేకాకదానికన్న ఇది సులభ ప్రయోగసాధ్యం అనీ పరిశీలకులు చెప్తున్నారు

ఈ ఆటంబాంబు ప్రేలుడు వల్ల కలిగిన ధ్వంసం న్యూజీలాండ్‌లో వల్లింగ్టన్‌లో 4 వేల మైళ్ల దూరంలోవున్న సైస్మోగ్రాఫ్‌ను కదలించనలేకపోయింది

ఆస్ట్రేలియా రక్షణ శాఖామంత్రి థిలిప్ మాస్‌ఫీల్డ్, బ్రిటన్ చేర్చిన ఈ అణ్వస్త్రం ఆటంబాంబే అని అంతా అనుకుంటున్నారుగాని అది నిజంగా ఆటంబాంబేగో తేల్చ ఏదైనా వేరకరం అణ్వస్త్రమో తమకు అధికారికత్వ యింకా తెలియలేదనీ, బ్రిటిష్ ప్రభుత్వం ఈ అణ్వస్త్రాలను కొంతకాలం తర్వాత ప్రకటించగలదనీ వల్లడించారు.

పర్షియాకు బ్రిటన్ జవాబు

టెహరాన్ వర్గాల ఊహాగానం

టెహరాన్, అక్టోబరు 4 డా॥ మొసాదిక్ మితిపెట్టిన దినంలోగానే, అనగా బహుశా ఇవాళ అవరాహ్ణమే, బ్రిటిష్ ప్రభుత్వం అయన ఎదురు ప్రతిపాదనలకు ప్రత్యుత్తరం ఇవ్వగలదని తెలుస్తున్నది

అయితే ఆంగ్లో - ఇరానియన్ ఆయిల్ కంపెనీ తమకు తక్కువమేర కోట్ల 90 లక్షలపౌన్లు చెల్లించాలన్న పెర్షియా ప్రభుత్వం కోరికను బ్రిటన్ మన్నించదని కొందరంటే, ఈ విషయాన్ని గురించి తాము రాయబారాలు జరపడానికి సుముఖంగా వున్నామని ఒక ముక్క చెప్పి, ప్రత్యుత్తరం యొక్క వాడుప్యాన్ని కొంత తగ్గించడానికి బ్రిటన్ ప్రయత్నించగలదని, తెలియవచ్చింది.

బ్రిటన్ అమెరికా ప్రభుత్వాలు రెండూ కలిసి ఈ ప్రత్యుత్తరాన్ని తయారుచేశారు అయితే డా॥ మొసాదిక్ తన ఎదురు ప్రతిపాదనలను ఒక్క బ్రిటన్ పరిశీలించి దాని కాపీ మాత్రం ఒకటి ట్రూమన్‌కు అందజేశాడు అందువల్ల బ్రిటన్, అమెరికాలు ఈవారి సంయుక్తంగానే ప్రత్యుత్తరాన్ని పంపుతాయో లేక బ్రిటన్ మాత్రం తాను విడిగా ప్రత్యుత్తరాన్ని పంపగా, అతిత్వరితగతిన తమకు తోచినమాటలు వాటిలో చేరి ఉత్తరంగావాని అందజేస్తాడో తెలియదు ఆగస్టు 30వ తేదీన టి ఆంగ్లో, అమెరికన్ ప్రతిపాదనలలోని సంధిగ్ధాంశాలను బ్రిటన్ తన ఈ ప్రత్యుత్తరం విపులీకరించగలదని తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా ప్రత్యుత్తరానికి పెట్టిన గడువుకాలాన్ని పొడిగించవలసిందని బ్రిటన్ ప్రభుత్వం పెర్షియాను కోరవచ్చునని కూడా ఒకవదంతి వినిపిస్తున్నది

డా॥ మొసాదిక్ పెట్టినగడువు ఈ సాయంత్రం 7 గంటలతో (టెహరాన్ కాలమానం ప్రకారం) తీరిపోతుంది ఇరాన్ మాజీ ఉపప్రధాని డా॥ హుస్సేన్ ఫతేమీ ఈ ఉదయం టెహరాన్‌కు తిరిగి వచ్చారు, కొన్ని సెలక్రితం పైదియాన్ ఇస్లాం అనే ఎంపికకు చెందిన యువకుడు ఒకడు ఈయన్ను తుపాకితో కాల్చి గాయపరచాడు, ఈ గాయాలకు చికిత్స చేయించు కోటంకోసం ఆయన విజ్ఞాలకువల్లి ఇవాళ తిరిగి వచ్చారు

'స్వరాష్ట్రాభివృద్ధికై తీవ్రకృషి చేయండి'

కచ్ ప్రజలకు అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

మాండ్వి (కచ్), అక్టోబరు 4 "ఆర్థికాభివృద్ధికై తీవ్రకృషి చేయండి వ్యాపార వాణిజ్యాలకు గాను కచ్ ప్రజలు యితర రాష్ట్రాలకు మాత్రమే గాక యితర దేశాలకు గూడా వెళ్లుచున్నారు ఇప్పుడు వారు స్వరాష్ట్రాభివృద్ధి విషయమై శ్రద్ధ వహించాలి తమ సర్వశక్తులను కచ్ రాష్ట్ర అభివృద్ధికై వినియోగించాలి" అని రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్ గారు మాండ్వీలో బ్రహ్మాండమైన సభలో ఉపన్యసిస్తూ ఉద్బోధించారు.

భారత దేశంలో బహు పురాతనమైన మాండ్వి రేవును అధ్యక్షుడు సేకు దర్శించారు పెద్ది తలపాగాలు ధరించిన పురుషులు, చిత్ర విచిత్రములయిన చీరలు, రవికలు ధరించిన వారి మణులు అధ్యక్షునకు ఘనమైన స్వాగతం యిచ్చారు

పదిలేల ప్రజలు సమావేశమై వున్న సభలో ఉపన్యసిస్తూ అధ్యక్షుడు ఇల్లా అన్నారు ప్రకృతి ఇతర ప్రాంతాల నుండి కచ్‌ను వేరుచేసింది కచ్‌కి పెద్ద రేవులేదు ఇప్పుడు కాండ్లాలో పెద్ద హార్బరును నిర్మిస్తున్నారు రైల్వే లైను గూడా వేస్తున్నారు మండ్వీని గొప్ప రేవుస్థలంగా చేయాలని మండ్వీ మునిసిపాలిటీ అధ్యక్షుడు కోరాడు కాని ప్రభుత్వానికి ద్రవ్య సంపత్తి యంత్రసామగ్రి చెక్కిపియన్లు తిక్కువగా వుండటంవల్ల ఒక్కసారిగా అనేక అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్ట జాలం. కాంగ్రెసు ఒర్పు వహించుచుండి కచ్ ప్రజలయోగక్షేమాల విషయమై ప్రభుత్వం వారు యెంతమాత్రము అశ్రద్ధచేయరు బ్రిటిషు ప్రభుత్వము మారేంద్లలో గూడా సాధించ జాలని పనిని స్వతంత్రభారత ప్రభుత్వం రివిండ్లలో సాధించగలదని త్వరలోనే నిరూపిస్తాము మీ ప్రాంతము యొక్క ఆర్థికాభివృద్ధికి మీరు తీవ్రకృషి చేస్తే ప్రభుత్వం పరిగణనలుకుంటు వచ్చి మీకు సహాయం చేస్తుంది ప్రభుత్వం మీకు సహాయం చేసేవరకు స్వయం సహాయంపై ఆధారపడవలసింది"

లండన్ నుండి ప్రత్యేకంగా విమానంలో వచ్చిన కచ్ ఎమ్మెల్యే అధ్యక్షుడు తుడ్ నుండి మండ్వీకి తిరిగి మైట్లి మోటారులో వెళ్లారు.

ప్రత్యేక ప్రవీణులసంఘంద్వారా క్షామపీడిత రాయలసీమ అవసరాల పరిశీలన

కార్యాచరణలో కాలవిలంబనం లేకుండా భారతప్రభుత్వ సంకల్పం

విలేఖరుల సభలో నెహ్రూ ప్రకటన

మద్రాసు, అక్టోబరు 5 ఉత్తరప్రత్యుత్తరాలతో కాలం వృథాగాకుండా రాయలసీమలోనూ, ఇతర రాష్ట్ర ప్రాంతాలలోనూ క్షామపీడిత ప్రజల అవసరాలను వెంటనే గ్రహించడానికీ దూరదృష్టితో శాశ్వత పరిష్కార మార్గాలు సూచించడానికీ వీలుగా ప్రత్యేక ప్రవీణుల సంఘాన్ని పంపించాలనే సంకల్పం భారత ప్రభుత్వానికి వున్నట్లు ప్రధాని నెహ్రూ నిన్న సాయంత్రం రాజభవనంలో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు

భారతప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ రాయలసీమ, మైసూరు క్షామప్రాంతాల పర్యటనకు నిన్న రాత్రి బొంబాయి మెయిల్లో స్పెషల్ సెలూన్‌లో బయలుదేరి తాడిపత్రి వెళ్ళారు ఫామిన్ కమిషనరు వి ఎల్ హిజ్జాడీ రెవెన్యూ కార్యదర్శి ఎస్ కె చెట్టూరు గారలు వారితో వెళ్ళారు

నెహ్రూ రావడానికి రెండు గంటలు పూర్వంనుంచీ జనం నెహ్రూదర్శనార్థం సెంట్రల్ స్టేషనులోని, పరిసర ప్రాంతాల్లోను ప్రశాంతంగా కాచుకొని ఉన్నారు రైలు బయలుదేరే ముందు పదినిముషాలకు నెహ్రూ కార్యాలయ సిబ్బందికి, జనసమూహాలు పండిత నెహ్రూకు జై అని జయజయధ్వానాలు చేశారు స్టేషనులో మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారి, ఆర్థికమంత్రి సి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి కె రామన్ మీనన్, మేజర్ జనరల్ మోహితే, గవర్నరు కార్యదర్శి హనుమంతరావుబార్తి, ఎస్ పి సాయర్ రెసిడెంట్ మెజిస్ట్రేట్ ఆఫీసర్, ఐ జి టి జి పంజాబి, మున్నగువారు నెహ్రూకు పీర్కులు ఇచ్చారు దక్షిణ రైల్వే జీ జెనరల్ కె ఆర్ రామానుజం, చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు ఎస్ ఆర్ శర్మగారలు పండిట్ నెహ్రూతో వెళ్లారు.

రాయలసీమ పర్యటనకు పూర్వం శాశ్వత పరిష్కారానికి ఒక ప్లాను ఏమున్నా మీకు వున్నదా అని రాజభవనంలో అడిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో పండిట్ నెహ్రూ చూడడంపైనా తప్ప ప్రస్తుతానికి వేరే ప్లాను ఏమీ లేదని అన్నారు రాయలసీమ క్షామనివారణకు పదికోట్లు ఇస్తారా అని అడిగ్గా వారు ఇల్లా శెప్పారు నేను ఇప్పుడు ఏమీ చెప్పలేను వచ్చే ఆర్థికమంత్రుల సమావేశంలో ఇది చర్చకురావచ్చు ఒక్క మద్రాసు రాష్ట్రానికేగాక క్షామం, కరతివల్ల బాధపడుతూన్న ఇతర రాష్ట్రాలన్నిటికీ కేంద్ర ప్రభుత్వం అన్నివిధాల తోడ్పడాలనే కుతూహలపడుతోంది నీటిపారదల ప్రాజెక్టులు మున్నగునవేమి చూపించి ప్రజలకు వృత్తికల్పించాలి ఇది ఎంతవరకు చెయ్యగలమనేది అనేక పరిస్థితులను బట్టి నిర్ణయించవలసి ఉంటుంది"

"రాయలసీమను ప్రస్తుతం చూడటమే తప్ప వేరేప్లాను లేకపోయినా నాకు ఒకపథకం కల్పం ఉంది సమర్థులైన ప్రవీణులను ఈ ప్రాంతాల అవసరాలు, సమస్యపరిశీలించి పరిష్కార మార్గాలు సూచించడానికి పంప తలచాను భూకంపం, వరదలు, సరిహద్దు సమస్యలతో కష్టమైన రాష్ట్రంగా మారిన అస్సాంకు ఈ ప్రవీణులు వెళ్లి చాలా ప్రయోజనకరమైన సూచన చేశారు రాష్ట్ర ప్రభుత్వాలతో ఇల్లాంటి విషయాల్లోఉత్తర ప్రత్యుత్తరాలతో కాలం వృథా అయ్యేబదులు ఈ ప్రవీణులసంఘ వ్యవహారం బాగా తోచింది రాయలసీమ, ఇతర క్షామ, అవసర ప్రాంతాల్లో ఇదే విధముగా ప్రవీణులను పంపి పరిష్కార మార్గాలను కనుక్కొని పనిచేస్తాము"

ప్ర - తెమిళనాడు సంచారం ఎప్పుడు చేస్తారు?

స - నేను ఇప్పుడు తెమిళనాడులో లేనా (నవ్వు)

మీరు ఉన్నదని సమష్టి ప్రాంతమనీ అప్పుడు తెమిళ దేశానికి రావలెనని ఒకరు సూచించగా దేశమంతా, అన్ని రాష్ట్రాలు వీలువెంట సందర్శించదలవాడనీ, తెమిళనాడు గూడా చూడగలనని ప్రధాన మంత్రి అన్నారు.

నీటి పారుదల ప్రాజెక్టు

ప్రతిపోట నీటిపారుదల ప్రాజెక్టులకూర్చి ఆందోళన ఉన్నదనీ, ఎవరి ప్రాంతం వారి అవసరం అందు అనుకోవడం సహజంఅనీ, మధ్య భారత్ లో 'జై హింద్' అవడానికి బగులు 'జై బంబల్' అని ప్రజలు అంటున్నారనీ, ఈ ప్రాజక్టు అమలుకు పదికోట్లు సరిపోవు ప్రజలే వసూలు చేసి ఇస్తామన్నారనీ, కట్టూ ఈ విషయమై శ్రద్ధ వహిస్తున్నారనీ నెహ్రూ అన్నారు ఉన్న డబ్బునుబట్టి ఇతర విషయాలను బట్టి ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుందన్నారు

తుంగభద్ర ప్రాజెక్టు

తుంగభద్ర ప్రాజెక్టుకు మూడు కోట్లు డబ్బు కావలసిఉన్నది దాన్ని వంటనే ఇప్పిస్తారా అనగా తొమ్మిదుకు వెళ్లివప్పుడు ప్రస్తావన రాలేదనీ, ఇప్పుడు పని జరుగుతూనే ఉన్నదనీ పని ఆగేపరిస్థితి ఇప్పుడేమీ లేదుగదా, అ పని కొటంక మేమనీ నెహ్రూ అన్నారు. హైదరాబాద్ చానలునుగూర్చి అడిగ్గా వంటనే ఏమీ చెప్పలేమన్నారు ఈ సందర్భంలో నెహ్రూ ఇల్లా అన్నారు

"ఈ విషయాలన్నిటలో ప్రాజెక్టులనుగూర్చి ముందంజ వయ్యడంలోనూ అది చెయ్యగల్గితే శాశ్వతంగా మన సమస్యలు అనేకం పరిష్కారం కాగలవు మన కోరికలన్నీ ఒకసారి తీరడం సాధ్యంగాదు మనకు ఉండే ఆర్థిక స్థోమతుబట్టి 'పిండికొద్దీ రొట్టెలా' ఉంటుంది"

చేనేత పరిశ్రమకు రక్షణ

నెహ్రూ హామీ

మద్రాసు, అక్టోబరు 5 "చేనేత వారికి సహాయం చెయ్యడంలో రాష్ట్రానికగాని, కేంద్రానికిగాని భిన్నాభిప్రాయాలు లేవు చేనేతపరిశ్రమను ప్రోత్సహించడంలోనూ వేరే అభిప్రాయం లేదు" అని భారత ప్రధాన మంత్రి పండితనెహ్రూ నిన్న సాయంత్రం రాజభవనంలో చేనేతవారిప్రస్తావనగూర్చి చెప్పారు ధోతులు, చీరలు చేనేతవారికి ప్రత్యేకించాలనే రాజాజీ ప్రతిపాదనను గూర్చి ప్రశ్నింపగా వారు ఇల్లా అన్నారు "చేనేత పరిశ్రమ మనకున్న పెద్ద కుటీరపరిశ్రమే ఇప్పుడు ఉత్పత్తి సమస్యగాదు సరుకు విడుదలు, సరుకు చాల విల్వ ఉన్నది దానికి విడుదల మార్గం చూడాలి ఈ దృష్టితో ఈ సమస్యను పరిష్కరించాలి ఇంతకన్న వివరాల్లోకి నేను పోదలచుకోలేదు భారత ప్రభుత్వంవారు ఈ విషయాన్ని చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నారు. ఇందులోసంప్రదాయసంఘాలను నియమించి కొంతమొత్తాన్ని గూడా ఈ పరిశ్రమకు సహాయంగా ప్రత్యేకించదలిచారు"

ఆళవందార్ హత్యకేసు

దేవకివాజ్మూల సేకరణ

మదరాసు, అక్టోబరు 5. రాజధాని 7వ మేజిస్ట్రేటు శ్రీ టి ఆర్ వారాయణన్ గారు నిన్న ఆళవందార్ హత్యకేసులో ముద్దాయి అయియున్న పి పి మీనన్ భార్య దేవకి నుండి ఆమె యివ్వదలుచుకొన్న వాజ్మూలమును తీసుకున్నారు ఈ తంతు సుమారు ఒకగంటసేపు జరిగింది ఇంతకు ముందు సెప్టెంబరు 28వ తేదీన ఆమెవాజ్మూలం యివ్వదలచి యున్నదని పోలీసులు ఆమెను నాల్వవ రాజధాని మేజిస్ట్రేటు ఎదుట హాజరు చేశారు అపుడామె ఎట్టి వాజ్మూలం యివ్వదలచ లేదని చెప్పింది

కలకత్తాలో ఘోరమైన అగ్

చిత్రకళలో బాపిరాజు గారి విశిష్టత

విశ్వనాథ సత్యనారాయణగారి ప్రశంస

విజయవాడ, అక్టోబరు 2 చిత్రకళలో అడివి బాపిరాజుగారి దోక విశిష్టస్థానమనీ, ఆయనతో పోల్చదగ్గ కళాకారుడు తెలుగువారిలో ఇంకొకడు లేడనీ విశ్వనాథ సత్యనారాయణగారు నిన్న నిక్కడ జరిగిన ఒక సభలో పేర్కొనించారు

బాపిరాజుగారి మృతికి సంతాపం వెల్లడించేందుకు జరిగిన యీ సభకు వాకాడుపల్లి పట్టాభిరామయ్యగారు అధ్యక్షత వహించారు విశ్వనాథ సత్యనారాయణ, గూడూరి నమశ్శివాయ, అయ్యగారి వీరభద్రరావుగార్లు మొదలైనవారు ప్రసంగించారు

సత్యనారాయణగారు తొలుత బాపిరాజుగారు అనుభవించిన కష్టాలను ఆర్థిక చిక్కులను ప్రస్తావించి, మన దేశంలో ఆర్థిక చిక్కులవల్లనే ఆయుః ప్రమాణం క్షీణిస్తోందనీ, దీనికి విరుగుడు చేయడానికి ఎవరూ ప్రయత్నించడం లేదనీ అన్నారు. తర్వాత బాపిరాజుగారి చిత్రకళా విశిష్టతను ఈ విధంగా ఉగ్గడించారు కమూనా ఎరుటవుంటే గాని బొమ్మ గీయలేరు పొట్చాత్యులూ, తదితరులూనూ కాని బాపిరాజు ఊహతో నే గీతలు గీసి బొమ్మ తయారు చేసేవాడు పొట్చాత్యుల చిత్రకళకు పెరుగునీడలు ముఖ్యం మన సంప్రదాయంలో రేఖకు ప్రాధాన్యం అందులో బాపిరాజు సిద్ధహస్తుడు కావ్యంలో రెండవ ప్రధానమైన కళ బాపిరాజుది అతను గొప్ప భావనాశక్తి కలవాడు అ పైన బాపిరాజుగారు బ్రతికి వుండగా పన్నాలేమో జరగకపోదేనీ, చచ్చిపోయాక ఆయన అంతటివాడు, ఇంతటివాడని పొగడ్డలూ, పంతొప తీర్మానాలు చేస్తామనీ, అక్కడక్కడ చిన్న చిన్న స్మృతి చిహ్నాలుకూడా ఏర్పడవచ్చు కాని కొలది సేపటి తర్వాత బాపిరాజుగారి పేరు మరుగున పడుతుంగా వుంటేటట్లు వారి రచనలలో ప్రచురితం కాని వాటి నన్నిటినీ ప్రచురించాలన్నారు బాపిరాజుగారి సౌజన్యం గురించి చెప్పి, ఆయన రచనలలో ఆయన అనుకొన్నది ప్రతిబింబింపజేస్తుందీ, దానిని ఆయన అచరించేవాడనీ, చాలా మంది రచయితలలో ఇది కనిపించదనీ అన్నారు

నమశ్శివాయగారు, 1908లో బాపిరాజుగారు 'మృత్యువు' చిత్రం గీసే కష్ట పరంపర ఏ విధంగా వచ్చిందీ, తర్వాత 'మృత్యుంజయుడు' బొమ్మ వేశాక ఏ విధంగా ఉపశమనం కలిగిందీ తెలిపారు బాపిరాజుగారు చేసిన 'శబ్దబ్రహ్మ' బొమ్మ జెన్నార్కిలోని ఒక చిత్రశాలలో, 'భాగవతి పురుషుడు' తిరువాన్కూరు చిత్రశాలలో, 'సూర్యదేవ' మాన్ బీహారులో 'సముద్ర గుప్తుడు' అల్లాడి కృష్ణస్వామి అయ్యరుగారివద్ద రాధాకృష్ణ గోపాలరెడ్డిగారి దగ్గర వున్నవనీ, ఇల్లాగే ఎన్నో, ఎన్నో చోట్ల వుంటాయనీ, అన్నిటినీ సేకరించి ఒక చిత్రశాల ఏర్పాటుచేసి అక్కడ వుంచటమే ఆయనకు మనం ఎర్పరుప గల స్మృతి చిహ్నం అనీ అన్నారు

క్రిందటి మీటింగులో బాపిరాజుగారు సింహళం వెళ్లేముందు ఇక్కడ జరిగిన ఒక విందులో బాపిరాజుగారు ఆంధ్రులకు ఇక్కడ ఒక చిత్రశాల ఏర్పాటుచేయాలని సూచించారని కూడా వారు తెచ్చారు వీరభద్రరావుగారు బాపిరాజుగారు కళామయమైన అందులోతో కూర్చబడిన వ్యక్తి అనీ, మరి దేశంలోనైనా పుట్టవుంటే ఎంతగా గౌరవింపబడేవాడో అనీ అన్నారు జటావల్లభుల పురుషోత్తం, సింగరాజు రామకృష్ణయ్య (ఎం ఎస్ సి), పుల్లరాజు రామకృష్ణరావు, సూరంలాడి వేంకటరాజు, చిట్టూరు లక్ష్మీనారాయణ, మద్దాలి శేషగిరి శర్మ గార్లు అధ్యక్షులు ప్రసంగించారు మల్లాది ఫణిభూషణరావుగారు వారాలతో సభముగిసింది (స్వ వి)

ప్రకటన

కొల్లూరు (గుంటూరుజిల్లా) మూ ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతభాగ్యతిపై విక్రయించుటకు శ్రీ బ్రహ్మముల ముత్యం గారి స్థానే శ్రీ మాడల సీతారామయ్య గారిని 5-10-1952 నుండి నియమించడమైనది

మేనేజరు, ఆంధ్రపత్రిక

హార్సిలికొండకు వేసిన రోడ్డు ప్రారంభోత్సవం

మంత్రి మాణిక్యవేల్ నాయకర్ ప్రసంగం

మదనపల్లి, అక్టోబరు 3 రెవిన్యూ మంత్రి ఎం మాణిక్యవేలు నాయకర్ నిన్న ఇక్కడికి 12 మైళ్లలో వున్న హార్సిలికొండకు కొత్తగా వేసినరోడ్డుకు ప్రారంభోత్సవం జరిపారు ఈ సందర్భపు సభకు అధ్యక్షతవహించిన చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షుడు ఎస్ పి వెంకట్రరాయ నాయుడు గారు హార్సిలికొండ ఉదకమండలంవంటి దన్నారు ఇన్నాళ్లూ కొండకు పోవటానికి రోడ్డులేక ఇబ్బందిగా వుండెనని, ఇప్పుడు శుక్రవారనవలలో 40 వేలు వెచ్చించి ఈ రోడ్డువేశారన్నారు ఇక ఈ కొండపైన యాత్రికులకు వలయు వసతిగృహాలు ఏర్పాటు చేయుటానికి ప్రభుత్వం తోడ్పడాలన్నారు ఈ ప్రాంతంలో వాసులకొద్దిగా కురిసినందున కరువుసమస్య తీరినట్లు ప్రభుత్వం భావించరాదని కూడా అన్నారు మంత్రిగారు ఈ కొండ చిత్తూరు, కడప, అనంతపురం ఆ పరిసరజిల్లాల ప్రజల విలాసవిహారాలకు వుపయోగపడుతుందన్నారు వాగరకతిరిలో ఇట్టి విలాసాలు అవసరమైన వన్నారు. ఈ రోడ్డు ద్వారా ప్రజలు అందరూ కొండకు హాయిగా వచ్చేటట్లు కలిగించినందుకు వెంకట్రరాయనాయుడుగారిని అభినందించారు కరువుగురించి మాటలాడుతూ ప్రభుత్వం పరిస్థితి గమనిస్తూ నే వున్నదని కొద్ది వర్షాలవల్ల ప్రభుత్వవైఖరి మారదనీ అన్నారు. అడవుల కన్నర్వేటరు ఎస్ ఆర్ రావుగారు తమ కలతో వాటికి విజ్ఞమైనందుకు పంతోషం వెల్లడించారు. మంత్రి ప్రభృతులు ఆర్థ్రి కొండపై విడిదిచేశారు

మంత్రిగారు ఈ పందర్భంలో మదనపల్లి వచ్చినప్పుడు టి ఎన్ వెంకటసుబ్బారెడ్డి (ఎం ఎల్ ఎ), పట్టణ కాంగ్రెసు అధ్యక్షు, కార్యదర్శులు వి వి వేదాంతాచారి, పి దాసుగార్లు స్వాగతం చెప్పారు

(స్వ వి)

గోపన్న పాలెంలో సర్వోదయ ప్రదర్శనం

జిల్లా కలెక్టరు ప్రారంభోత్సవం

ఏలూరు, అక్టోబరు 3 గాంధీజయంతుత్సవాల పందర్భంలో గోపన్న పాలెం గ్రామాభివృద్ధికేంద్రంబద్ధజిల్లా గ్రామాభివృద్ధి కమిటీవారి అధ్వర్యాన్ని ఏర్పాటుచేయబడ్డ సర్వోదయ ప్రదర్శన ప్రారంభోత్సవం ఈరోజు సాయంకాలం జిల్లాకలెక్టర్ శ్రీ పి ఎల్ గ్విన్ గారు జరిపారు

ప్రదర్శనప్రారంభోత్సవానికి జిల్లా గ్రామాభివృద్ధి సంఘసభ్యులు శ్రీ ఇందుమతి సత్యనారాయణగారు గారు, శ్రీ చలపాని అంజనేయులగారు, జిల్లా అధికారులు పలువురు హాజరయ్యారు ప్రదర్శనసంఘ కార్యదర్శి, జిల్లాగ్రామాభివృద్ధి శాఖాధికారి శ్రీ పి బాలకృష్ణగారు గత సంవత్సరం శ్రీ మాబాపినీడుగారి ప్రదర్శనం ఏర్పాటుచేశారనీ, ఈ సంవత్సరంకూడా కొనసాగింపదలచి ఏర్పాటు చేశామనీ చెప్పారు

శ్రీమతి ఆదిలక్ష్మిగారు ప్రార్థనావంతరం సభాధ్యక్షులు డా॥ మూర్బ్రూరు రంగయ్యగారు గాంధీజీ సిద్ధాంతాలు సారం, మద్రాసు రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకున్న సర్వోదయ కార్యక్రమ నిర్వహణానికి అప్పటిమద్రాసుప్రధానప్రకాశంపంతులు గారుచెందబూరు జిల్లాలో నుండి చేశారనీ తిరువారి కాంగ్రెసు ప్రభుత్వాలుకూడా వారి ఒరవడిని అనుసరిస్తున్నాయనీ అన్నారు.

తరువాత జిల్లాకలెక్టరుగారు ప్రదర్శనం తెరిచారు

ప్రదర్శనంలో, గ్రామాభివృద్ధి కేంద్రవారు భారీ పరిశ్రమ, గానుగలు, చేతి కాగితపు పరిశ్రమలు ప్రదర్శించారు. శ్రీ జనాభ్యుదయ శాఖ వారు శ్రీల గృహపరిశ్రమలకూ, ఆరోగ్యశాఖవారు అంటువ్యాధులు, మలేరియా నివారణోపాయాలనూ, ప్రసూతి, శిశుసంరక్షణా కార్యక్రమాలనూ ప్రదర్శించారు ప్రభుత్వ వ్యవసాయశాఖ, పశువైద్యశాఖ, మత్స్య పరిశ్రమశాఖ, విద్యాశాఖవారకూడా తమతమ కార్యక్రమాలను ప్రదర్శించారు గోపన్నపాలెం పేపర్ విద్యాలయంవారు, కుటీర విద్యా ప్రచార పద్ధతులు ప్రదర్శించారు

ప్రదర్శనపు ప్రారంభదినంనుండి, 4 వ తేదీ ఆఖరువరకూ అఖండ సూత్రయజ్ఞం ఏర్పాటుచేయ బడింది

మధ్యాహ్నం శ్రీమతి గారపాటి హైమవతమ్మగారి అధ్యక్షతను బాలబాలికలచే జరిగింది గాంధీజీ జీవితాన్నిగురించి బాలబాలికలలో కథలు, పాటలపోటీలు జరిగాయి అనంతరం జానంపేట రాతిగనుల కార్మికసంఘం వారు శ్రీ వీరయ్యదాసుగారి పర్యవేక్షణను క్రింద సామూహికాయిక భజన ప్రదర్శనం చేశారు. (స్వ వి)

మదనపల్లి

మహాత్మాగాంధీగారి జయంతి దినోత్సవము పట్టణ కాంగ్రెసు సంఘ ఆధ్వర్యమున పంచాయతీబోర్డు ఆవరణములో బైభవముగా జరుపబడింది మహాత్ముని ఛాయాచిత్రమును చక్కగా అలంకరించి, హారతి వగైరాలు సమర్పించారు హిందూ, మహమ్మదీయ, క్రైస్తవ ప్రార్థనలతో కార్యక్రమము ప్రారంభింపబడెను పిమ్మట, భగవద్గీత, బైబిల్, కొరానునుండి కొన్ని పారాయణములు చేయబడినవి ఆచార్య సుబ్రమణ్యంగారు, యీ పర్వదినాన్ని గూర్చియు మహాత్ముడు జరిపిన త్యాగాలనుగూర్చి యుపన్యసించారు ఈ సంఘమువారు చేరిన బాలికలు నృత్యమును ప్రదర్శించారు

జీవకారుణ్య అన్నదాన సమాజం వారున్నూ జయంత్యుత్సవమును జరిపారు.

ఆంధ్రదేశంలో గాంధీ జన్మదినోత్సవాలు

రాజమండ్రి

రాజమండ్రి, అక్టోబరు 2 ఇక్కడ 84 రోజులనుండీ జరుగుతున్న మహాత్మాగాంధీ జయంత్యుత్సవం నిన్నటితో పూర్తియయింది గ్రామాభ్యుదయశాఖమంత్రి శ్రీ బలుసుప్రభాకర పట్టాభిరామారావుగారు ఆఖరు రోజు కార్యక్రమంలో పాల్గొని, గాంధీజీ ప్రవచనాలను ఆచరించాలని, పాలుకొకసారి ఉత్సవం చేసికొంటే చాలదనీ ఉద్బోధించారు తెన్నేటి సత్యనారాయణగారు ఉత్సవ నివేదికను సమర్పించారు ఉత్సవ నిర్వహణంలో తమకు తోడ్పడిన వందూరి కోటిశ్వరాదిఆచార్యులు, ఒత్తుల కామాక్షమ్మ, తాయారమ్మ, బొల్లాప్రగడ వెంకటచలమ్మ, దమనసింగు అప్పలనరసమ్మ, చివుకుల వగిసింహం, డి రామయ్య, జవమంచి కామేశ్వరరావు తోలేటి శేషమాంబ, కోదూరి శ్రీగణపతి, రాజాఛాబీ, జవాబాయి మొదలుగువారికి మంత్రిగారిచే ఖద్దరు శాలువలు, ఖాదీమాలలు ఇప్పించి పత్కరించారు ఈ ఉత్సవ కాలంలో రూ 8000/-ల ఖద్దరు వస్త్రాలు విక్రయించారట వరసింహదేవర సత్యనారాయణ, చెరుకువాడ వెంకటనరసింహం గార్లు కూడా నిన్నటి కార్యక్రమంలో పాల్గొన్నారు మంత్రిగారు తెన్నేటి వారి పేరున ప్రశంసించి విక్రమ హాలులో ప్రభుత్వం తిరపున శాశ్వతంగా ఖద్దరు విక్రయశాలను నడిపించే ఏర్పాటు చేయించటానికి అంగీకరించారు

అనంతరం మంత్రిగారు గోదావరి కలప పరిశ్రమసంఘం తిరపున గొందేశి అప్పలరెడ్డిగారు, చర్మపేట హరిజనులు సమర్పించిన స్వాగతపత్రాలను అందుకొన్నారు దరిదేటి నారాయణస్వామిగారు పదుపుతున్న ప్రస్తుతి వైద్యశాలను, శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘాన్ని సందర్శించారు గోదావరి సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్సు డైరెక్టరు చేసిన తేనీటివిందులో పాల్గొని, విజయదశమి పారితోషిక వస్త్ర ప్రదర్శనశాలను, గౌతమీ గ్రంథాలయమును వీక్షించి పామర్లకోట బయల్దారు

అక్టోబరు 2 న బహిరంగసభ

మహాత్మాగాంధీ 83 వ జన్మదినోత్సవ సందర్భమున, యిచ్చట శ్రద్ధానంద ఘాట్ లో పట్టణకాంగ్రెసు యాజమాన్యమున, దామెర్ల వెంకట్రాయుగారి అధ్యక్షతన సభజరిగింది వెంకటరావుగారు ప్రసంగిస్తూ, గాంధీజీని భగవంతునిగా స్మరించుటకంటే, ఆయన ఆదర్శములను, సిద్ధాంతములను ఆచరించుట ముఖ్యమని చెప్పారు నిన్న మొన్నటివరకూ కాంగ్రెసులోఉండి చీలిపోయి వేరపార్టీలుగా యేర్పడినవారు, దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిపెట్టిన మహాత్ముని స్మరించకపోవడం శోచనీయము అన్నారు తరువాత తుమ్మల్లూరు సోమసుందరం, ఆస్ వి రామారావు, పాలస బి పవయ్య మొదలగు ప్రముఖులు ఉపన్యసించారు

గౌతమీ జీవకారుణ్య సంఘంవారు ఉదయం 6 గంటలకు నగర సంకీర్తన, 6-30 గంటలకు ప్రార్థన గీతా పారాయణ మున్నగు కార్యక్రమములతో గాంధీ జయంత్యుత్సవము జరిపారు సాయంత్రం 6 గంటలకు శివభట్టు సుబ్బరాజు భాగవతార్ చే శ్రీ రామజననం, గాంధీజననం హరికథ చెప్పబడెను ఈ సందర్భమున, గౌతమీ జీవకారుణ్య సంఘ కార్యదర్శి కనీసం అప్పలస్వామిగారు జీవకారుణ్య సంఘంవారు చేస్తున్న వివిధ సేవా కార్యాలను వివరించారు సంఘ ఉపాధ్యక్షులు కొత్తపేట శ్రీరాజుగారి నాయకత్వాన, అనాథ బాలురు, పట్టణ కాంగ్రెసువారు, ఇన్నెటి సత్యనారాయణగారు యేర్పాటుచేసిన రాట్నం పోటీలలోపాల్గొన్నారు పోటీల గెలిచినవారికి, భారతి భాగవతి రామాయణాది గ్రంథములు రాట్నములు బహూకరించారు.

ఏలూరు

గాంధీజయంత్యోత్సవ సందర్భమున జవ్వాది రాజరత్నంగారిఇంట సూత్రయజ్ఞము జరిగినది శ్రీమతులు మూల్బూరి

నగరి

గాంధి జయంత్యుత్సవ సందర్భమున స్థానిక పంచాయితీబోర్డు కార్యాలయంమీద జాతీయపతాకం ఎగురవేశారు గాంధిగారి చిత్రపటాన్ని పూలతో అలంకరించి భక్తితో పూజించారు.

కనిగిరి

కనిగిరి గ్రామములో శ్రీ గాంధి జయంతి అతివైభవముతో జరుపబడినది ఉదయము జాతీయపతాకము ఆవిష్కరింపబడినది సాయంకాలము బహిరంగసభ జరుపబడినది.

చిత్తూరు

మహాత్మా గాంధి జన్మదినోత్సవమున ఉదయం 7 గంటలకు పట్టణజిల్లా కాంగ్రెసు కార్యకర్తలు, తదితరులున్నూ కాంగ్రెసుభవనంలో సమావేశమై గాంధి పటమునకు పుష్పమాలల నర్పించి కర్పూరహారతుల నిచ్చారు జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి శ్రీనివాస అయ్యంగారు పతాకము పెసరవేశారు పిమ్మట మహాత్మునిపటము వాద్యాలతో పురవీధులం నూరేగింపు చేశారు

సాయంత్రం 5 ఘంటలకు చిత్తూరు గాంధీజీ బాలసంఘంవారు శ్రీ ఆర్ బి. రామకృష్ణరాజుగారి యాజమాన్యమున కాంగ్రెసుభవనంలో జయంతి జరిపారు శ్రీ రాజుగారు గాంధిగారి జీవితమునుగూర్చి యుపన్యసించారు ఈ సంఘమునకు చేరిన బాలికలు నృత్యమును ప్రదర్శించారు

జీవకారుణ్య అన్నదాన సమాజం వారున్నూ జయంత్యుత్సవమును జరిపారు.

తుక్కిపట్ట, మందూరిరత్నమ్మ, వల్లపుల్లి మంగమ్మ, కలరగర హైమవతమ్మ, బాపట్లరమ్మ గారల సహా 300 మంది స్త్రీలు హాజరైనారు.

కాకినాడ

స్థానిక దివ్యజ్ఞాన సమాజభవనమున లోపల్లి కృష్ణప్రబ్రహ్మశాస్త్రి గారి అధ్యక్షతన గాంధిజయంత్యుత్సవ సభ జరిగినది గాంధీజీ రాజకీయ రంగములో ఆధ్యాత్మికశక్తి సృజించినమహనీయుడని అధ్యక్షులన్నారు గూడా మంగపతి గారు, గాంధీజీ ఆచరించిన సర్వమతి ప్రార్థనల విశిష్టతను వివరించారు

విజయవాడ

గాంధిజయంతి ఉత్సవం విజయవాడలో ప్రజాపంథాలు, కొన్ని జరిపినవి

పట్టిమక్కపాటిజిల్లా కాంగ్రెసు భవనంలో అధ్యక్షులు శ్రీ పేట బాపయ్యగారు కాంగ్రెసు పతాకను ఎగురవేశారు

ప్రజా పార్టీ కార్యాలయం దగ్గిర డాక్టరు తెన్నేటి చలపతిరావుగారు ప్రజాపార్టీ పతాకను ఎగురవేశారు

సాయంత్రం పామూరంగంచౌకులో జరిగిన బహిరంగసభలో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు గాంధీజీ జీవితంలోని ముఖ్యఘట్టాలను గుర్తుకు తెస్తూ, వారి ఆదర్శములను ప్రజలంతా ఆచరణలో పెట్టాలని విజ్ఞప్తి చేశారు

సామర్లకోట

అక్టోబరు 2 వ తేదీన యిక్కడ గాంధీజయంత్యుత్సవము, కమ్యూనిటీ ప్రార్థనప్రారంభోత్సవం జరుపబడినవి జిల్లాకలెక్టరు ఎన్ ఎస్ మణిగారు పతాకము పెసరవేశారు బసివిరెడ్డిగారి పత్రము ఆవరణములో ప్రత్యేకముగా వేసిన పందిళ్లక్రింద సూత్రయజ్ఞము, కమ్యూనిటీ ప్రార్థన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మాగంటి బాపినీడుగారిచే గాంధీ నిర్మాణ కార్యక్రమం గురించి ఉపన్యాసము జరిగినవి

హిందూపురం

గాంధీజీ జయంత్యుత్సవ సందర్భమున ఉదయం గాంధీచౌకులో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె ఆర్ సత్యనారాయణరావుగారు జాతీయపతాకాన్నెగురవేశారు సేవామందిరంలో సమష్టిప్రార్థన, జాతీయ పతాకారోహణము, సూత్రయజ్ఞము, "గాంధిజీవితతత్వము"నుగురించి ఉపన్యాసములు జరిగినవి. సేవామందిర అధ్యక్షులు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు అధ్వర్యమున సేవామందిరంవారు సమగ్ర గ్రామసేవావారాన్ని జరుపుతున్నారు కోట్నూరు, కుమారు, లేపాక్షి, కంచి సముద్రం, శిరవరము, మూసేపల్లి, మొతుకపల్లి, కొడిగెనపల్లి, పెద్దరెడ్డిపల్లి, ఎలొన్నపల్లి, ధనాపురం, శిరికోళము పరిగి గ్రామాలలో పంకీర్తన, శుద్ధత, విశ్వాసములు, ఉపన్యాసములు జరుపుచున్నారు హిందూపురం సూపజనాదియువకసభవారు హరిజనకాలనీలో ఒక శ్రీ ఆర్ ఎస్, మురిగార వ్యక్తిగత బహిరంగసభ ఏర్పాటుచేశారు సభలో పత్రికొరదయితే జి జి, వరసింహయ్య జిల్లా పోలీసుపార్టీ కార్యదర్శి జి శేషగిరి, శ్రీ అనంతరామయ్యగారలు గాంధీజీ జీవితచరిత్రను, ఆయన దివ్య సందేశాన్ని వివరించారు ఈసందర్భంలో పే మునిసిపాలిటీవారు కంపోస్టు వారాన్ని ప్రారంభించారు స్వ వి

పత్తికొండ

"ప్రపంచ సుస్థిర శాంతి, అభ్యుదయాలకు బాబూజీ ప్రబోధించిన సత్య, అహింసలే శరణ్యమని" భాబూజీ జన్మదినోత్సవ సందర్భమున పాయంత్రం 5 గంటలకు ప్రాథమిక పాఠశాలలో జరిగిన సభలో సభాధ్యక్షులు శ్రీ యం రామసుబ్బయ్యగారు (పట్టణ కాంగ్రెసు కమిటి ప్రెసిడెంటు) బాబూజీ జీవిత చరిత్ర తెల్పుమా ఉద్బోధించారు. శ్రీ వి శంకరశర్మ (పంద్రావతి పత్రికాపాదకులు) శ్రీ యు వంకన్నభట్ బాపూజీ దేశమునకు చేసిన సేవ నుగ్గడించారు పట్టణ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ రా అల్లయ్య వందనాలతో సభ ముగిసినది

నగరి

గాంధి జయంత్యుత్సవ సందర్భమున స్థానిక పంచాయితీబోర్డు కార్యాలయంమీద జాతీయపతాకం ఎగురవేశారు గాంధిగారి చిత్రపటాన్ని పూలతో అలంకరించి భక్తితో పూజించారు.

కనిగిరి

కనిగిరి గ్రామములో శ్రీ గాంధి జయంతి అతివైభవముతో జరుపబడినది ఉదయము జాతీయపతాకము ఆవిష్కరింపబడినది సాయంకాలము బహిరంగసభ జరుపబడినది.

చిత్తూరు

మహాత్మా గాంధి జన్మదినోత్సవమున ఉదయం 7 గంటలకు పట్టణజిల్లా కాంగ్రెసు కార్యకర్తలు, తదితరులున్నూ కాంగ్రెసుభవనంలో సమావేశమై గాంధి పటమునకు పుష్పమాలల నర్పించి కర్పూరహారతుల నిచ్చారు జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి శ్రీనివాస అయ్యంగారు పతాకము పెసరవేశారు పిమ్మట మహాత్మునిపటము వాద్యాలతో పురవీధులం నూరేగింపు చేశారు

సాయంత్రం 5 ఘంటలకు చిత్తూరు గాంధీజీ బాలసంఘంవారు శ్రీ ఆర్ బి. రామకృష్ణరాజుగారి యాజమాన్యమున కాంగ్రెసుభవనంలో జయంతి జరిపారు శ్రీ రాజుగారు గాంధిగారి జీవితమునుగూర్చి యుపన్యసించారు ఈ సంఘమునకు చేరిన బాలికలు నృత్యమును ప్రదర్శించారు

జీవకారుణ్య అన్నదాన సమాజం వారున్నూ జయంత్యుత్సవమును జరిపారు.

గాంధీ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టండి

జయంత్యుత్సవ సభలో సంజీవరెడ్డిగారి విజ్ఞప్తి

కడప, అక్టోబరు 2

గాంధీ జయంత్యుత్సవసందర్భమున జిల్లా కాంగ్రెసు హరిజన సేవాసంఘపుల యాజమాన్యమున పోట్టాళీసు మైదానంలో బహిరంగసభ జరిగినది పి రామచంద్రారెడ్డిగారు అధ్యక్షతవహించారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు సభలో ప్రసంగిస్తూ, గాంధీ సూచించిన నిర్మాణ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టడానికి, కృషి చేయకుండా, ఊరికే నినాదాలు చేసినంతమాత్రాన అభ్యుదయం అనంతభవుని హెచ్చరించారు పాశ్చాత్య రాజ్యాలు, మహా మారణాస్త్రాల ఉత్పత్తికి వినియోగిస్తూ, శాస్త్రవిజ్ఞానాన్ని దురుపయోగం చేస్తున్నవని, క్రిస్టియన్ దేశాలన్నీ దురదృష్టంకొద్దీ, క్రైస్తవ సిద్ధాంతి వ్యతిరేకపంథాన నడుస్తున్నవని, మహా సంగ్రామాలు తత్ఫలితమే నని విమర్శించారు

భారతదేశం సైన్యాన్ని అట్టిపెట్టుకొన్నదంతా పరదేశాల దురాక్రమణకు కాదని మహాప్రపంచకుల ప్రభోధాలను పెడచెవిని పెట్టిన పరదురాక్రమణల నుండి ఆత్మరక్షణ చేసుకోవడానికనని అన్నారు

సత్యాహింసలే, మహాత్ముడు ప్రకటించిన ముఖ్యసిద్ధాంతాలు ఈ సత్యాహింసలు, ఆలుబాంబులకన్నా శక్తివంతమైనట్టివి" అని రెడ్డిగారన్నారు

హిందూ ముస్లిం ఐక్యతకు జీవితాంతము గాంధీజీ చేసిన కృషి ఫలించక పోవడం విచారకరమని అన్నారు "కాని, ఆయన జీవిత కాలంలో సాధింపజాలక పోయినది, ఆయన నిర్యాణానంతరం సాధింపబడింది హంతకుడు మహాత్ముని అనుచులు బలిగొన్నా, దేశంలో, మతి పామరస్వం యేర్పడడానికి, ఆతని దుష్కృత్యమే సహాయకారి యైనది" అని రెడ్డిగారన్నారు మహాత్ముని ప్రభోధాలకు సిద్ధాంతాలను అందరూ ఆచరించాలని విజ్ఞప్తి చేశారు

పాలూ వెంకటసుబ్బయ్య ఎం ఎల్ ఎ గారు ప్రసంగిస్తూ, పాశ్చాత్యుల సిద్ధాంతాలు, ప్రాచ్య జీవితాలకు సరిపడవని గాంధీతత్వమైన మానవ పోదరత్వము కొరుణ్యభావము పాశ్చాత్యులలో మృగ్యమని అన్నారు ఐహిక భోగాలలపక్కన్నా ఆత్మేక్షంచదగ్గది లేదనుకొను పాశ్చాత్యులు, బ్రహ్మాండమైన విశ్వ పరిశ్రమద్వారా, ఐహిక సుఖాభివృద్ధికి దోహదమగు వస్తుసంపద ఉత్పత్తిపైనే కేంద్రీకరించి చెస్తు, జీవితంలో, మానవత్వమును మరచిపోయి, దురాశ పెంచుకున్నారని కడచిన రెండు ప్రపంచ మహాసంగ్రామములు తత్ఫలితమేనని అన్నారు

కోటిరెడ్డిగారు మాట్లాడుతూ, మతి పామరస్వం అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు జిల్లాబోర్డు అధ్యక్షుడు పుల్లారెడ్డిగారు మాట్లాడుతూ సంగ్రామ సంక్షోభితమైన చితికిపోయిన ప్రపంచం, కెలుసుబాటు కోసం భారతదేశం పైనా భారత ప్రధానిపైనా ఆశ పెట్టుకొని వున్నదని అన్నారు గాంధీ సిద్ధాంతముపై, సత్యాగ్రహింసలను ఆచరించినట్లయితే, ప్రపంచ సమస్యలన్నీ తీరిపోగలవని అన్నారు తరువాత నిర్మాణకార్యక్రమ తులయైన కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ప్రజలు, ప్రభుత్వంతో సంపూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు ప్రతిపక్షం గనుక, మంచైనా చెడు అయినా ప్రతిఘటించి తీరాలనేది నన్నది మతిగా పెట్టుకొన్న కమ్యూనిస్టు పార్టీని విమర్శించారు కమ్యూనిస్టు శాసన సభ్యులు ప్రచారం చేసే, ఆచరించే కమ్యూనిజం దేశానికి హానికరము అని హెచ్చరించారు

ఖాదర్ మొహిద్దీన్ ఉర్దులో ప్రసంగించారు. అధ్యక్షుని ముగింపు ప్రసంగముతో యీ సభముగిసినది

ఇండో చైనా స్థితి • అమెరికా పరిశీలన

సైగాన్, అక్టోబరు 3 ఇండోచైనా పరిస్థితుల పరిశీలించి పోవడానికి అమెరికా స్టేటు శాఖ ఉద్యోగులు ఒక ఇద్దరు ఇచ్చటికి రానున్నట్లు ఒక ప్రకటన వెలువడింది

శ్రీ శంకరం నంద స్వాములువారు స్థితిప్రజ్ఞులైన గాంధి ప్రపంచానికి చెసి చూపిన మహాత్కార్యాలను గూర్చి యుపన్యసించారు

తిరుత్తని

లోకోత్తర పురుషుడు శ్రీ గాంధి మహాత్ముని జన్మదినోత్సవము నాడు ఇక్కడ బూమూరు రామానుజులరెడ్డిగారి కొండవీటి భవనములో కామ్యగోష్ఠి జరిగినది అభినవ తిక్కన శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారి విరచిత మహాత్ముని చరిత్రలోని కొన్ని ఘట్టములు చదివి వ్యాఖ్యానింపబడినవి స్థానిక పంచాయతీబోర్డు అధ్యక్షులు డి మునిరత్నం నాయుడు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు గోవిందరాజులు, ఎం కుప్పస్వామి మొదలైన ప్రభృతులు పంచాయతీబోర్డు భవనముమీదను మునిస్వామి నాయుడు మెమోరియల్ పార్కులోని మహాత్ముని శిలావిగ్రహమువద్దను జాతీయ పతాకవందనము లాచరించి పూజ లొనర్చి సదస్యులకు ప్రసాదము పంచిపెట్టగా సాధికబోర్డు ఉన్నతపాఠశాల, బోర్డు ప్రాథమిక పాఠశాలల యందును మహాత్ముని జయంతి మహోత్సవాలు సాగింపబడినవి.

విజయవాడ మున్సిపల్ ఎన్నికలు

స్వతంత్రంగా పోటీచేస్తున్న కాంగ్రెసువారికి క్రమశిక్షణ నోటీసు

విజయవాడ, అక్టోబరు 1 విజయపురపాలక సంఘ ఎన్నికలలో 18 వ వార్డులో పోటి చెస్తున్న శ్రీ నంబూరు పద్మనాభంగారు 24 గంటలలోగా తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవాలనీ, లేనిపక్షంలో కాంగ్రెసు నుండి బహిష్కరింపబడుదురని వారికి క్రమశిక్షణవర్య నోటీసు జారీ చేయబడింది

18వ వార్డులో కాంగ్రెసు అభ్యర్థి ఉండగా పట్టణ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటి సభ్యులు, అభ్యర్థి నిర్ణాయక సంఘ సభ్యులు అయిన శ్రీ నంబూరు పద్మనాభంగారు స్వతంత్రంగా పోటీ చేస్తున్నారు

హోసపేట మున్సిపల్ ఎన్నికలు

37 మంది పోటీ

హోసపేట, అక్టోబర్ 3 నిన్నటి రోటిన శ్రీయుతులు యం వాళ్లరావు, సి వెంకటగౌడు, గిరియప్ప, జబాబ్ ఈసుఫ్‌సాహెబుగారు తమ అభ్యర్థిత్వములను, ఉపసంహరించుకొన్నారు పోగా 37 మంది తీవ్రముగాపోటీ చేస్తున్నారు.

నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రం

సత్వరంఏర్పాటు కావాలనిఆంధ్ర మహాసభ పెద్దల ప్రసంగాలు

పర్చారావుపేట, అక్టోబరు 1 - ఆంధ్ర మహాసభివారి రాష్ట్ర సాధనా ప్రచార పర్యటన పందర్భంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు ప్రభృతులు మిన్నవిక్కడకు వచ్చారు స్థానిక విద్యార్థి ఫెడరేషన్ అధ్వర్యమున పి రంగనాయకులుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది ఎస్ రంగారావుగారు స్వాగతవచనాలు పలికారు నిర్వివాద ప్రాంతాలలో ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము వెంటనే జరగాలనీ రాష్ట్రసాధనకు ఆంధ్రమహాసభ అన్ని కక్షులవారినీ కూడగట్టుకొని కృషి చేస్తున్

ఫ్రెంచి ఇండియా దుర్భర స్థితి

గూండాల చర్యలవల్ల కుటుంబాల వలస

కడ్డలూర్, అక్టోబరు 4 ఇండియాలోని ఫ్రెంచి వలసలలో ఇటీవల గూండాల దౌర్జన్యాలు హెచ్చిల్లిపోయి, అందుకు ఫ్రెంచి ప్రభుత్వం మునసీతి తోడుకాగా, జీవితం దుర్భరమై అక్కడినుంచి దాదాపు 50 కుటుంబాలు కడ్డలూర్ మున్నగు ప్రాంతాలకు వలస వచ్చివేశాయి

ఆగస్టులో పెలవి వాయకర్ గారిపై హత్యాప్రయత్నం జరిగిన దగ్గర్నుంచీ, ఫ్రెంచి స్థావరాలలో దౌర్జన్యవాదులను అణచివేయాలన్న మక్కువతో ఫ్రెంచి పోలీసులు అమాయకులైన ప్రజలపై పొగిడ్తూవచ్చిన దురాగతాలు ఇన్నీ అన్నీ కావు

ఈ ప్రాంతాలలోని గూండాలు మరోవంక అధికారుల కత్తులతోనే కొపిడీలు పొగిండడం, స్త్రీలను చెరపట్టడం లాంటివి చేస్తున్నారు ఇది ఇలా వుండగా జాతీయ వాదులను, ఇండియాలో ఫ్రెంచి స్థావరాలు కలపడం తమకిష్టంలేదని వాదించేవారిని ఇన్నుంటూ పోలీసులు బలవంతపెడుతున్నారు గూండాల చేతుల్లో దెబ్బలుతిన్న జాతీయ వాదులు అనేకమంది చీళ్ళ చూటున కడ్డలూర్ మున్నగు ప్రాంతాలకు పారిపోయివచ్చి, ఇక్కడి గవర్నమెంటు ఆసుపత్రులలో చికిత్సలకోసం చేరటం యించుమించు నిత్యకృత్యం అయిపోయింది

ఉత్తర ఆర్కాట్ జిల్లానుంచి 1500 మంది ప్రజలు కోపోద్రిక్తులై ఫ్రెంచి వలసమీదికి తుమ్మధ్య దండెత్తి వోవోగా స్థానిక పోలీసులు వారిని పట్టి బలవంతాన ఆపుచేయవలసి వచ్చింది మద్రాసు ప్రధానమంత్రి రాజగోపాలాచారి గారు క్రిందటి నెలలో కడ్డలూర్ వెళ్లినప్పుడు, అక్కడి ప్రజలు ఈ ఫ్రెంచి వలసలలో జరుగుతున్న అకృత్యాలు తమకు వివరించినికి దుర్భరంగా వున్నాయనీ, ఈ వలసలను ఎలాగైనా ఇండియాలో కలిపే విధానం ఆలోచించవలసిందనీ విజ్ఞప్తి చేసుకున్నారు.

కాచూర్ నుంచి ఊచమే గ్రామానికి పారిపోయివచ్చిన 15 మంది కాంచికులను పోలీసులచేత, కాడీల చేత తాము పట్ట బాధలనుభరిస్తూ దుఃఖం ఆపుకోలేక వలవల ఏడ్చారు. ఇండియాలో ఫ్రెంచిప్రాంతాలను విలీనం చేయాలంటూ వ్రాసిన కరపత్రాలను పంచిపెట్టినందుకు వేణుగోపాల్ అనే వ్యక్తిని కాడీలు పట్టుకొని సున్నంలోకి ఎముకలుదేకుండా కొట్టారు. ఇలాగే నెల్లైంబరు 17 న తేదీరాత్రి జాతీయవాదుల కదూపేళానికి పోజరై సంగుకు పింగరవేలు అనే అతనిని కాడీలు చావదిన్నారు జాతీ అనే వృద్ధ స్త్రీ తన యింటిమీద కాడీలు పడి దెబ్బంతా దోచుకొని వెళ్తూ వెళ్తూ తూరుగు పెట్లోవున్న కాలిబొట్టుకూడా తెంచుకుపోయారని చెప్పుకు ఏడ్చింది

ఫ్రాంచి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వ మంత్రి ఎస్ లక్ష్మణస్వామిరెడ్డియార్ ఫ్రెంచిఇండియాలో నివసించటంజాతీయవాదులకేకాదు సామాన్య ప్రజానీకానికికూడా దుర్భరం అయిపోయిందనీ, ఫ్రెంచిఇండియాపోలీసులు తినను ఇరవైనాలుగు గంటలూ పెన్నాడుతున్నారనీ చెప్పారు ఫ్రెంచిఇండియా ప్రభుత్వం, ఈ మధ్య బాహూర్ డిల్యాతో మేయరు ఇ తంగవేలుగాండును జాతీయవాది అనే కారణంతో పదవినుంచి వెళ్ళిపోయేలా చేసింది ఈయన ఫ్రెంచిపోలీసులు ప్రజలపట్ల నుంచి పుచ్చుకుంటున్న లంచాలు లంచాలు కావనీ, అక్కడి ప్రజలకు సౌఖ్యం పట అలావుండగా శాంతి కూడా లేకుండా పోయిందనీ అన్నారు.

హైదరాబాదులో గృహనిర్మాణ పథకం

42 లక్షల ధనం మంజూరు

హైదరాబాదు, అక్టోబరు 8 ఆధునిక పద్ధతిపాయాలన్నింటితో 900 వివిధ రకాల ఇండ్లకాలనీ ఒకటి 42 లక్షల రూపాయల ఖర్చుపెట్టి కట్టడానికి హైదరాబాదు ప్రభుత్వంవారు వసరాభివృద్ధి సంఘానికి (సిటీ ఇంప్రూవ్ మెంటు బోర్డు) అనుమతియిచ్చినట్లు ఇవాళ ఇక్కడ సమ్మక్కంగా తెలిసింది

ఈ కాలనీ మరి అయిదేండ్లలోపల పూర్తి అయిపోవాలని ఉద్దేశ్యం

యం. యల్. ఏ. ఎన్నికలపై ఆక్షేపణ

హైదరాబాదు, అక్టోబరు 8 కాంగ్రెసు యం యల్ ఏ లు లక్ష్మీనివాస శేరీవాలా (రామాయంపేట), పి పుల్లారెడ్డి (ఆలంపూరు-గద్వాల) గార్లు యిక్కడ, పి. డి. యఫ్, యం యల్ ఏ శ్రీమతి ఆదుట్ల కమలా దేవి గారి యొక్క ఎన్నికలను ఆక్షేపిస్తూ, దాఖలైన ఫిర్యాదులపై టి విల్గ్రిబా, యస్ 5 కుమారయ్య, శ్రీనివాసరాఘవాచారిగార్లతో కూడిన ఎన్నికల ట్రిబ్యూనల్ ఎదుట నేటిదినం విచారణ ప్రారంభమయింది ప్రాథమిక వాదాలన్నిటిని విన్నమీదట ట్రిబ్యూనల్ వారు చివరి దరఖాస్తును అక్టోబరు 20 వ తేదీకి, తక్కినవాటిని 6 వ తేదీకి నిర్ణయిస్తూ విచారణను వాయిదా వేశారు

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, Madras.

కర్నూలు కడపజిల్లాలలో కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమం ప్రారంభం

మొత్తం 300 గ్రామాలకు వర్తింపు

కలెక్టరు అధ్యక్షతను జరిగిన ప్రారంభోత్సవ సభలో ప్రజాసహకారానికైమంత్రిరంగారెడ్డివిజ్ఞప్తి

నంద్యాల, అక్టోబరు 4 మద్రాసురాష్ట్ర పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి యస్ రంగారెడ్డిగారు, యిక్కడికి ఆరుమైళ్ల దూరంలో ఉన్న బియ్యవుకోడూరు గ్రామంలో మొన్న కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరిపారు ప్రారంభోత్సవసభకు కర్నూలు జిల్లా కలెక్టరు పి వి మాధవరావుగారు అధ్యక్షతవహించారు

మల్లు వెన్నారెడ్డి ఎం ఎల్ ఏ, కమలాపురం తాలూకాలో 1 గ్రామానికి, మొత్తం 97 గ్రామములకు యీ కార్యక్రమం అవ్వయించు పనియు, కడపజిల్లాలో కమ్యూనిటి ప్రాజెక్టు ప్రణాళిక అమలు జరుపబడు విస్తీర్ణం 3,26,623 ఎకరములనియు, అందలి జనాభా 1,68,817 అనియు చెప్పారు యీ కమ్యూనిటి ప్రాజెక్టు ప్రదేశమును 8 భాగములుగా విభజింప బడినది మొదటిభాగం కడప తాలూకాలోని 48 గ్రామములు-విస్తీర్ణం 96,416 ఎకరములు-జనాభా 58,285 రెండవభాగం ప్రొద్దుటూరు తాలూకాలోని 32 గ్రామములు, కమలాపురం తాలూకాలోని 1 గ్రామము వెరశి 33 గ్రామములు-విస్తీర్ణం 65,147 యకరములు-జనాభా 43,593 మూడవ భాగము ప్రొద్దుటూరు తాలూకాలోని 15 గ్రామములు, జమ్మలమడుగు తాలూకాలోని 6 గ్రామములు, వెరశి 21 గ్రామములు-విస్తీర్ణం 65,060 యకరమును జనాభా 66,490 ప్రమాణంలో ప్రస్తుతము 8 వ భాగంలో కార్యక్రమము ప్రారంభింప బడును యీ ప్రణాళికకు కేటాయించ బడిన 65 లక్షల రూపాయలలో కడపజిల్లాకు 32 రు లక్షల రూపాయలు కేటాయించబడినవని కూడ తెలియకేశారు.

ప్రభుత్వం కమ్యూనిటి ప్రాజెక్టు ప్రణాళిక అమలుజరుపుటవల్ల నీటిపారుదల సౌకర్యములు యింకాధికమగునని ఆధునిక వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెట్టి, అధికోత్పత్తిని పొందించడిమగునని, చెప్పారు ప్రాథమిక, వయోజనవిద్య, అభివృద్ధి చేయుట, రహదారుల సౌకర్యములు పెంపొందించుట, గృహనిర్మాణములు కలిగించుట, నిరుద్యోగసమస్యను పరిష్కరించుట, ఆర్థిక, రాజకీయ సాంఘిక నైతిక్యమును వృద్ధిపరచుట మొదలగు సమస్యలు పరిష్కారము కాగలవనికూడ తెలియజేశారు

ఉద్యోగస్తులు చేతిని కత్తికలిగి, తమ దేశము, తమ ప్రజ, తమ అభివృద్ధి కార్యక్రమములని గుర్తించుకొని, కార్యక్రమముల అభివృద్ధిని కేవలం కాగితములపైన చేయాపెట్టక, కార్యరూపకరించవలెనియు, ప్రజలు ఉద్యోగస్థులతో అన్నివిధముల సహకరించవలెనని స్థానిక శాసనసభ్యులు శ్రీ కె బాల వాయణరెడ్డిగారు అన్నారు

తిరుపతి జిల్లా వ్యవసాయాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా అటవీ శాఖాధికారి, జిల్లా పశుసంవర్ధక అధికారి, హైవేస్ ఇంజనీరు గారు, జిల్లా ఆరోగ్యశాఖాధికారి తమ తమ శాఖలు ఏవిధంగా సహకరించ గలిగినది తెలియజేయుచూ, పై కార్యక్రమము ఉద్యోగస్తులే చేయుదురని నిర్లక్ష్యము చేయక, ప్రజాసహకారంపైనే ఆధారపడి యున్నదని చెప్పారు

శ్రీ వి వీరబ్రహ్మంగారి అభినందనములతో సభ ముగిసినది

తరువాతి జిల్లా కలెక్టరుగారు పదవుపహోత్సవం జరిపి ఆవందాశ్రమం వారు యేర్పాటు చేసిన వస్తుప్రదర్శన శాలను దర్శించారు

వ్యవసాయశాఖవారు ట్రాక్టరులో భూమి దున్నుట, యిరిగి ప్రదర్శనములు యేర్పాటు చేశారు.

కొల్లేటి భూములను ఆయకట్టులో చేర్చాలి

ప్రాంతీయ మహాసభ తీర్మానాలు

భీమవరం, అక్టోబరు 3 ఈ తాలూకా కొల్లేటి ప్రాంతము మహాసభ చిన్న కాపవరంలాకుబద్ద మొన్న బి లక్ష్మీనరసరాజు (ఎం. ఎల్ ఏ) గారి అధ్యక్షతను సమావేశమైనది దాదాపు 1,200 మంది హాజరైనారు అధ్యక్షుడు ప్రభుత్వపు పన్నుల విధానమును విమర్శించారు,

గొట్టుముక్కల వెంకట్రామరాజుగారు ఈ రోజున రైతులకు, కూలీలకు సామరస్యము ఎంత అవసరమో, వివరించారు కొల్లేటిలో సర్వేకావిధూములను సర్వేచేయించి ఏ గ్రామ ఆయకట్టులో ఘూములు ఆ ఆయకట్టులో చేర్చి వ్యవసాయ కూలీలకు శాశ్వత పట్టా లివ్వాలన్నారు ఈ విషయమై ప్రభుత్వమువద్దకు రాయబారము పెట్టుటకు 21 మందితో కూడిన ఒక కమిటీని నియమించారు దీనికి అధ్యక్షుడుగా యూళ్ళబండి పోలి కట్టిగారిని, కార్యదర్శిగా కమ్మల సుబ్బారావుగారిని ఎన్నుకొన్నారు

తిర్వాతి తెంజావూరుజిల్లాలో ప్రకటించిన కొలదార్ల రక్షణ ఆర్డినెన్సు రాష్ట్రమంతా వర్తించేలా ప్రకటించాలనీ, సుబ్రహ్మణ్యం కమిటి సూచించినట్లు కౌలు రేట్లను నిర్ణయిస్తూ వంటనే ఆర్డినెన్సు ప్రకటించాలనీ ప్రభుత్వం చేయనున్న అదనపుపన్నులను రద్దుచేయాలనీ, అభివృద్ధిపన్నూ బస్సుగేట్లపై పర్ ఛార్జీ పూర్తిగా రద్దు చేయాలనీ, తీర్మానాలు చేశారు కృష్ణా-పెన్నారు ప్రాజెక్టుల నిర్మించాలనీ, నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళికలో వెంటనే చేర్చాలనీ, వివాదగ్రస్తమైన కొల్లేటి ప్రాంతాలతో ఆంధ్ర రాష్ట్రమును వెంటనే నిర్మించాలని కూడా తీర్మానించారు

అనకాపల్లిలో కొట్లాట

మున్సిపల్ ఎన్నికల సందర్భంలో

అనకాపల్లి, అక్టోబరు 2 మొన్న రాత్రి కమ్యూనిస్టు ప్రచారదళంవారి, తమ అభ్యర్థులకు ఓట్లు వేయండని నినాదాలు చేసుకుంటూ ఊరేగింపుగా వెడుతుండగా ఎవరో రాళ్లు విసిరారు. చాలామంది గాయపడ్డారు రాళ్లు విసిరినది మరొక వర్గం త్రి అభ్యర్థి తాలూకు ప్రచారదళంవారని పోలీసులు ఫిర్యాదు చేయబడింది (స్వ వి)

ఆంధ్రరాష్ట్ర హిందీ మహాసభల వాయిదా

ఈనెల 11, 12 తేదీలలో గుంటూరులో జరుగవలసిన హిందీ మహాసభలు కారణాంతరములచే వాయిదా వేయబడినవనీ, సభలు జరుగు తేదీల నిర్ణయం త్వరలో తెలిపెదమని రాష్ట్ర హిందీ ప్రచారక సంఘ కార్యదర్శి ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు ప్రకటిస్తున్నారు

క్షామబాధితులకు సంక్షేమ కార్యక్రమం

మార్కాపురం తాలూకాలో జరుగుతున్న కృషి ప్రశంస

మార్కాపురం, అక్టోబరు 1 ఈ తాలూకా యర్రగుండుపాలెం, త్రిపురాంతకం ఫిర్కాలలో జరుగుతున్న గ్రామసంక్షేమ కార్యక్రమం క్షామబాధితులకు చాలా సహాయకారిగా వున్నదని గ్రామసంక్షేమశాఖడిప్యూటీ డైరెక్టరు టి వి రాఘవరావుగారన్నారు

రాఘవరావుగారు యర్రగుండుపాలెం, పర్వాయపాలెం, పోయలపల్లి గ్రామాలలో పర్యటించి మొన్నటికక్కడికి వచ్చారు ఈ ఫిర్కాలలో ఇంతవరకూ జరిగి పనిగురించి వారిల్లా చెప్పారు 880 పేలు వచ్చించి 84 మైళ్ల మేర 37 రోడ్లు వేశారు. పిటికి గాను 800 ఎకరాల భూమిని గ్రామాలవారు ఉచితంగా ఇచ్చారు. 47 పేల భర్తు కాగల 10 మై 6 ఫ రోడ్లపని ప్రారంభించేందుకు ఉత్తరువు లైనాయి ఈ క్షామ నివారణ పనులతోడు, యుద్ధానంతరం అభివృద్ధి ప్రణాళిక క్రింది 121 పేలతో 12 మై రోడ్లు ఒకటి చేశారు మరి 6 లక్షల వెచ్చించి మొత్తము 188 మై పొడవుగల 18 రోడ్లు వేశారు 90 పేలు పెట్టి 37 మంచినీటి బావులు త్రవ్వించారు 58 పేలతో 164 ఇతరపనులు చేయించారు.

ఈ ఫిర్కాలలో భూదాన పరిక్రమ చాలా అభివృద్ధిలో వున్నది యర్రగుండుపాలెం, గొబ్బూరు, వీరభద్రపురం, వాయుడుపాలెం, పోయలపల్లి లలో 5 పనకు కేంద్రాలున్నాయి వాటిలో 6500 మంది పనకువారు 400 మంది నేతివారు పనిచేస్తున్నారు క్షామ ప్రాంతాలలో మరి 8 కేంద్రాలు పెలకొన్నారు ఇవి కాక స్త్రీల సంక్షేమ శాఖవారు పుల్లలచెరువు, అన్న పనుద్రములలో 2 పనుల కేంద్రాలు పెలకొల్పి దక్కగా నిర్వహిస్తున్నారు యర్రగుండపాలెం ఖాదీ కేంద్రంలో ఇప్పుడు, అక్కడి 6 పేల కుటుంబాల అవసరాలకుపోను అదనంగా తయారైన ఖాదీ రూ 85000/-లు విలువ గలది నిలవవున్నది 8-12 నంబర్ల ముతి కగుడ్డ నేసేందుకు ఉద్దేశించిన తకేంద్రాలలో 15-35 నంబర్ల సుడ్డకూడా తయారవుతున్నది ఈ పరిక్రమ క్షామపీడితులైన నేత, పనకు, ఆసుపోతివారలకు జీవనోపాధి కలిగిస్తున్నది స్వ వి

సంజీవరెడ్డిగారి సూచన

కడప, అక్టోబరు 8 పెద్ద పెద్ద నదీ ప్రాజెక్టులను నిర్మించుటకు రాష్ట్ర ప్రభుత్వమువకు డబ్బులేదని, అందువల్ల ఈ ప్రాజెక్టుల నిర్మాణమును కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించి నిర్వహించాలని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు, ఈ ఉదయం యిక్కడ ట్రావెలర్స్ బంగళాలో స్థానిక కాంగ్రెసు నాయకులు యిష్టాగోష్ఠి సమావేశంలో ముచ్చటిస్తూ సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో, నిరంతర క్షామపీడితమగు రాయలసీమకు ఆధిక్యత యివ్వాలని అన్నారు.

తుంగభద్ర హైలెవల్ కాలువ త్రవ్వించినట్లయితే, రాయలసీమ జిల్లాలలో చాలావరకు ఆహారకొరత నివారణ కాగలదని, యీ కాలువక్రింద 8 లక్షల ఎకరాలభూమి సేద్యమవుతుందని చెప్పారు

"రాయలసీమ జిల్లాలో, కృష్ణా తుంగభద్రావదులు రెండూ ప్రధానమైన జలధారములు కృష్ణా తుంగభద్రావదుల నీటిని, రాయలసీమ పెలపలి జిల్లాలకు తీసుకొనివోవుటకు నేను ప్రతికూలుడను కాను కాని, ముందు రాయల అవసరాలు తీర్చి ఆపిమ్మట తీసుకొనివోవుటకు ఎలాంటి అభ్యంతరం ఉండదు" అని రెడ్డిగారన్నారు

రాయలసీమ క్షామ పరిస్థితి

పరిశీలనార్థం రష్యన్ ప్రతినిధుల పర్యటన

చిత్తూరు, అక్టోబరు 2 రాయలసీమ క్షామపరిస్థితులను స్వయంగా చూచి తెలుసుకొనేనిమిత్తం ఆరుగురు మాస్కో ప్రతినిధులు, ఢిల్లీ రెడ్ క్రాస్ సొసైటి ప్రతినిధి మల్లోత్తిర, ఆం రా బ్యక్షామనివారణ సంఘ కార్యదర్శి పై వి కృష్ణారావుగార్లతో కలిసి, యీ మధ్యాహ్నం యిక్కడికి వచ్చారు

వీరు యీ తాలూకా పెనుమూరు ఫిర్కాలో కొన్ని గ్రామములు చూచి, ప్రజలలో ఇబ్బందులను తెలుసుకొన్నారు ఈ మధ్యాహ్నం వీరు బస చేసిన యస్ జి పి భవనంలో చిత్తూరుతాలూకా కమ్యూనిస్టు సంఘం తరపున స్వాగత మివ్వబడింది ఈ స్వాగతమునకు రష్యన్ ప్రతినిధివర్గం తరపున మల్లోత్తిరగారు కృతజ్ఞత తెలుపుతూ రాయలసీమ ప్రజల పక్షాన్నం, రెడ్ క్రాస్ సంఘంద్వారా రష్యన్లు 10 పేలటన్నులు గోధుమను, 5 పేల టన్నులబియ్యాను 5 లక్షల పాలడిబ్బాలు, 2½ లక్షల రు లు యిచ్చారని చెప్పారు వీరిక్కడి నుంచి ఉత్తరాంధ్రాటకు బయల్దారు (స్వ వి.)

రేడియో

మంగళవారం, అక్టోబరు 7

విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) పలె, 7-30 మద్రాసుపలె, 8-0 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1-0 మద్రాసు (ఎ) పలె, 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2-0 మద్రాసు (బి) పలె, 2-15 ఉన్నత పాఠశాలావిద్యార్థులకు, 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు,

సా॥ 5-30 జానపద సంగీతము (గాత్రం); 5-50 కోట రామకృష్ణయ్య, వయొలిన్; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-15 సంగీతశిక్షణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 తెలుగున వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 గీతమంజరి (రి), 7-45 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా, 8-0 జానపద సంగీతము (గాత్రం), 8-30 కోటరామకృష్ణయ్య, 9-15 విశ్వవిద్యాలయాల కార్యక్రమం

మద్రాసు (ఎ)

ఉ॥ 7-0 స్వాగతం, 7-15 తమిళమున వార్తలు, 7-30 ఎస్ విశ్వనాథం (గాత్రం), 8-0 ఆంగ్లమున వార్తలు,

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 1-0 మహిళా మండలి, 1-30 గీతమంజరి (రి), 1-40 హిందీలో వార్తలు; 1-50 గానమంజరి (రి), తమిళమున వా॥, 2-10 మద్రాసు (బి) పలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 4-30 పాశ్చాత్యసంగీతం (రి)

సా॥ 5-30 యస్. బటరాజన్ వయొలిన్, 6 ఆంగ్లమున వా॥, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6-20 వి ఎస్ రామయ్యంగార్, 7 కృష్ణవాలా తరంగం (రి), 7 12 తమిళమున వా॥ 7-30 పండిత్ పోర్ముత్తై, (తమిళ ప్రసంగం), 7-45 మధుర ఎస్ సోమసుందరం (గాత్రం), 9 ఆంగ్లమున వా॥, 9-15 హిందీపాటము, 9-30 మద్రాసు (బి) పలె, 10 వాద్య సంగీతము (రి)

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 ఉదయగానము (రి), 7-30 మద్రాసు (ఎ) పలె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 గీతమాలిక (రి), 1-30 ఆంగ్లమున వా॥, 1-40 గీతమంజరి (రి), 1-50 తెలుగున వా॥, 2 పొరంగి నిలయవిద్యాంసుడు, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4-30 మద్రాసు (ఎ) పలె

సా॥ 5-30 మద్రాసు (ఎ) పలె, 6-20 సాయంసంగీతం (రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం పంతులు కథానిక రచన కవక మేడల వెంకటేశ్వరరావు, 7-30 ప్రాచీన యుద్ధపద్ధతి (ప్రసంగం), 7-45 మద్రాసు (ఎ) పలె, 9-15 సెంట్రు లిట్టనల్ (నాటక) తొలిచిత్ర, 9-30 ఎన్నపదం వి రామచంద్రన్, 10 మద్రాసు (ఎ) పలె,

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 కె శంకరశాస్త్రి (గాత్రం), 8 ఆంగ్లమున వా॥, 8-15 నిసర్ ఆలీఖాన్, 8-25 గీత (రి) 8 35 భజన్ అంబాదాస్ ఆస్టే, 8-45 కవాలీ నిసర్ ఆలీఖాన్, 9 ఉర్దూలో వా॥,

మ॥ 12-30 గీత, ఘజల్ (రి) 12-50 మహారాష్ట్రమున వా॥, 1 కె ఎల్. సైగల్ (రి), 1-10 గానమంజూష (రి) 1-30 ఆంగ్లమున వా॥, 1-40 గీతలహరి (రి), 1-50 తెలుగున వా॥,

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం, 6 ఆంగ్లమున వా॥, 6 10 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామసీమ, 7 తెలుగున వార్తలు, 7-15 భజ్యాలీ









పచ్చేజూస్‌నాటికి తుంగభద్ర డాం నిర్మాణం పరిసమాప్తి

హైదరాబాదు ఇంజనీరు వివరణ

మునీరాబాదు, అక్టోబరు 4 హైదరాబాదు, మదరసు ప్రభుత్వాలు రెండూకలిసి గట్టిగా పూనుకొని 1945 లో పనిప్రారంభించి, తదారభ్య తదితీగా కొనసాగిస్తున్న తుంగభద్రా ప్రాజెక్టులో తుంగభద్రా డాము నిర్మాణం పచ్చేయేడాది మధ్యనాటికి తప్పక పూర్తి అయిపోతుందని అందరూ ఆదేమాటగా అనుకొంటున్నారు

హైదరాబాదు వైపున మద్రాసు వైపున కూడ డాము నిర్మాణం పని నూటికి 82 పాళ్ళు పూర్తి అయిపోయిందనీ, మిగిలిన ఆకాస్తా పచ్చే సంవత్సరం లోగా పూర్తి అయిపోతుందనీ ఆనిర్మాణంలో పాల్గొంటున్న హైద్రాబాదు సూపరింటెండింగు ఇంజనీయరు యస్ కె అయ్యంగారు పి టి ఐ విలేకరికి చెప్పారు

ప్రప్రథమంలో ఈ డాము జలాలు వల్ల హైద్రాబాదు సంస్థానం లో 6 వేల ఎకరాల పంటపొలాలకు నీటిపారుదల లభిస్తుంది కాలక్రమేణ వచ్చే సంవత్సరం నవంబరుమాటికి ఈ నిర్మాణ క్రింద సాగయ్యే భూమి విస్తీర్ణం 40 వేల ఎకరాలకు పెరగగలదని ఆశింపబడుతున్నట్లు కూడ ఆయన అన్నారు

హైద్రాబాదు వైపున తయారవుతున్న కాలువ మొత్తం పొడుగు 127 మైళ్ళుంటుంది

సున్నపురాయి పేనికగుతున్న ఆకట్టపాడువు 8007 అడుగులుంటుంది దీని నిర్మాణం, ఫ్లడ్ గేట్లు బిగించడానికని మధ్యలో అట్టి పెటిన కాస్త భాగం తప్ప, దాదాపు అంతా పూర్తి అయిపోయినట్లే

ఈ సారి వానలు సరిగా కురవకపోయినప్పటికి దానిలో సగం పరిమాణం మాత్రమే ఈ సంవత్సరం రిజర్వాయరులోకి నీరువచ్చిందని, రిజర్వాయరు పూర్తిగా నిండితే అందలివిలువ పరుగు 13 చదరపు మైళ్ల విరిగి కలిగి వుంటుందనీ, మద్రాసురాష్ట్రంలో 45, హైదరాబాదు సంస్థానంలో 37— మొత్తం 82 గ్రామాలు దానిక్రింద మునిగి పోగలవనీ, అప్పుడు రిజర్వాయరులో నీటి పరిమాణం 1,13,1760 లక్షల ఘనపుటడుగులు అంటేగలదనీ రిజర్వాయరు నిర్మాణం పనిలోపాటుపడుతున్న హైదరాబాదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు చంద్రారావుగారు చెప్పారు

ఈ తుంగభద్రా రిజర్వాయరు నిర్మాణంలో ఉన్నవాటిలో కట్టల మూడవ పెద్ద రిజర్వాయరుగా చెప్పబడుతున్నది మొదటి రెండూ బాక్రా, హీరాకుడ్ రిజర్వాయర్లు

ఇప్పటికప్పుడే ఈయేడు హైదరాబాదునైనా పుట 10 గ్రామాలు ఈ రిజర్వాయరుక్రింద మునిగిపోయాయనీ, వాటికి పరిహారంగా 50 లక్షల రూపాయలు చెలింపబడిందనీ, ఇందు మూలంగా నిలువ నీడలేకపోయిన గ్రామస్థులకు ఇతరత్రా పునరావాస సౌకర్యాలు సమకూర్చబడుతున్నాయని రావు గారు చెప్పారు.

దీని కింద అసలు పెద్దకాలువ పొడుగు 127 మైళ్ళే అయినా దీనినుండి నలువైపులాకూ చీలిపోయేపిల్లకాలువల నిడివి పరిమాణం మొత్తం కడితే వచ్చేసి ఇట్లుంటుంది దీనికి హైదరాబాదు ప్రభుత్వానికితిగిలేఖర్చు రూ 1744 74 లక్షలు ఇంతేగాకుండ 45 మైళ్ల కాలువ తవ్వడం పూర్తి అయిపోయింది కాలువలపని డబ్బు కాలువలనిండ్లు అందుతో పక్షే దశలుదశలుగా మొత్తం కాలువ 1957 నాటికి పూర్తి అయిపోతుందని అయ్యంగారు అన్నారు

రిజర్వాయరు నిర్మాణం పని ఇదిగో అదిగో అంటే ముగిసిపోయే స్థితికివచ్చి వంగువ సిబ్బంది తిగింపు అప్పుడే ప్రారంభిస్తారట వారు ముంగుగతి ఏమిటంటే అని దిగులు పడిపోతున్నారట.

రేడియో

మంగళవారం, అక్టోబరు 7

విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) పలె, 7-30 మద్రాసుపలె, 8-0 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1-0 మద్రాసు (ఎ) పలె, 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2-0 మద్రాసు (బి) పలె, 2-15 ఉన్నతపాఠశాలావిద్యార్థులకు, 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు,

సా॥ 5-30 జానపద సంగీతము (గాత్రం); 5-50 కోట రామకృష్ణయ్య, వయొలిన్; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-15 సంగీతశిక్షణ, 6-30 గ్రామస్థులకార్యక్రమం, 7-0 తెలుగున వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 గీతమంజరి (రి), 7-45 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా, 8-0 జానపద సంగీతము (గాత్రం), 8-30 కోటరామకృష్ణయ్య, 9-15 విశ్వవిద్యాలయాల కార్యక్రమం

మద్రాసు (ఎ)

ఉ॥ 7-0 స్వాగతం, 7-15 తమిళమున వార్తలు, 7-30 ఎస్ విశ్వనాథం (గాత్రం), 8-0 ఆంగ్లమున వార్తలు,

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 1-